ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 20 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

## గృహ రుణాలపై ఎస్బీఐ బాదుడు

దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) గృహ రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే నూతన రుణ గ్రహీతలపై మాత్రమే 25 బేసిస్ పాయింట్లు (పావు శాతం) పెంచుతున్నట్లు శనివారం వెల్లడించింది. సవరించిన వడ్డీరేట్లు ఆగస్టు 1 నుంచే అమల్లోకి వచ్చినట్టు వెల్లడించింది. ముఖ్యంగా సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న ఖాతాదారులపై ఇది ఎక్కువ ప్రభావం చూపనుందని తెలిపింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా వడ్డీ రేట్లను పెంచింది. ఇతర బ్యాంక్‌లు కూడా ఇదే బాటలో నిర్ణయం తీసుకొవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాల వ్యవధిని బట్టి ఉండనుంది. ఇప్పటివరకు ఎస్బీఐ గృహ రుణ రేట్లు 7.50 శాతం నుంచి 8.45శాతంగా ఉండగా.. తాజా పెంపునతో ఇది 7.50శాతం నుంచి 8.70 శాతానికి పెరిగింది.

# మనమంతా ఏకం కావాలి

## రాజ్యాంగ పరిరక్షకులు, వ్యతిరేకుల మధ్య ఎన్నిక



- తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలన్నీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలి
- ఆత్మప్రబోధనానుసారం ఓటేయాలని పిలుపు : సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- పీవీ నరసింహారావు తరువాత తెలంగాణ వ్యక్తికి మరో ఉన్నత హోదా అని వెల్లడి
- ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజలు ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవ ప్రతిష్టలను పెంచింది

**సూర్య హైదరాబాద్**

ఉప రాష్ట్రపతి ఎన్నికను రాజ్యాంగ పరిరక్షకులకు, రాజ్యాంగ వ్యతిరేకులకు మధ్య జరుగుతున్న ఎన్నికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలనుకుంటున్న వారికి, ఏ పార్టీతో సంబంధం లేకుండా రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిన తెలంగాణ రైతు బిడ్డ, న్యాయ కోవిదుడు జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలన్నీ సంపూర్ణ మద్దతునివ్వాలని కోరారు. ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజలు ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవ ప్రతిష్టలను పెంచిందన్నారు. ఎన్నికల కమిషన్‌ను కూడా దుర్వినియోగం చేసి, బతికున్న ఓటర్లను చనిపోయినట్లు, లేని ఓటర్లను ఉన్నవారిగా చూపిస్తూ.. ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం - మిగతా2లో



## ఒక్కరోజే 30 సెంటీమీటర్ల వాన

- ముంబైలో స్తంభించిన రైలు, రోడ్డు, విమాన సర్వీసులు
- వరద నీళ్లలోనే తేలియాడిన కార్లు
- రాష్ట్రవ్యాప్తంగా 10 మంది మృతి, ముగ్గురు గల్లంతు
- లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు

6లో



## నెహ్రూ వల్ల రెండు సార్లు దేశ విభజన

- సింధూ నది జలాల ఒప్పందంతో భారత్‌కు తీవ్ర నష్టం
- 80 శాతం జలాలను పాకిస్తాన్‌కు అప్పగించారు
- నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను సరి చేస్తున్నాం
- ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- సి.పి.రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుందామని.. సహకరించాలని విపక్షాలకు విజ్ఞప్తి

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయండి



- నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ ఏర్పాటు
- గత ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేసే రాజకీయ వ్యూహం
- నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించింది
- "కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నిబంధనల ప్రకారమే జరిగింది.
- హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్లు

**సూర్య హైదరాబాద్**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో మంగళవారం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ - మిగతా2లో



## ఆన్‌లైన్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం

- నగదు ఆధారిత గేమ్స్‌పై నిషేధం.. మూడేళ్ల జైలు, రూ.కోటి జరిమానా
- ప్రచారం చేసిన వారికి రెండేళ్ల జైలు.. రూ.50 లక్షల జరిమానా కూడా
- గేమింగ్ ప్లాట్‌ఫాంల నియంత్రణ.. కీలక బిల్లుకు కేంద్రం ఆమోదం
- ప్రజారోగ్యం దృష్ట్యా నిర్ణయం.. ఇ-స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం
- నేడు పార్లమెంటు ముందుకు బిల్లు

వివరాలు 3లో..



## ఎనర్జీ ఆడిట్‌లో తొలి ఆలయం గుట్ట

- నాలుగు ఐఎస్ఓ సర్టిఫికేషన్ పురస్కారాలు
- పత్రాలు అందుకున్న దేవాదాయ అధికారులు

# ఉపరాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

## విపక్ష పార్టీల ఏకగ్రీవ నిర్ణయాన్ని ప్రకటించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే



- ఇండియా కూటమి అభ్యర్థిగా ఎంపిక
- ఈ ఎన్నిక 'సైద్ధాంతిక యుద్ధం' అంటూ అభివర్ణన
- ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయమని వ్యాఖ్య
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీ పడనున్న సుప్రీం మాజీ జస్టిస్
- నేడు నామినేషన్లు దాఖలు చేయనున్న అభ్యర్థులు... సెప్టెంబర్ 9న ఎన్నికలు
- వ్యవసాయ కుటుంబంలో జన్మించి న్యాయ కోవిదుడిగా ఎదిగిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం ఆయన స్వగ్రామం

3లో



## పత్తి దిగుమతిపై సుంకం రద్దు

- 2022లో పొదుపు పింఛ పత్తిపై వేసిన 11% పన్ను సెప్టెంబరు 30 వరకు నిలుపుదల
- వస్త్ర పరిశ్రమ విజ్ఞప్తి మేరకు కేంద్రం నిర్ణయం
- ట్రంప్ 50% బాదుడుతో కుదేలైన పరిశ్రమ

# తెలంగాణపై కేంద్రం వివక్ష

- యూరియా ఇవ్వకుండా రైతులను
- ఇబ్బంది పెడుతున్న మోదీ సర్కారు
- పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీల నిరసన
- ధర్నాకు ప్రియాంకగాంధీ మద్దతు




**సూర్య హైదరాబాద్**

తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని కాంగ్రెస్ ఎంపీలు ఆరోపించారు. మోదీ సర్కారు ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. తెలంగాణకు యూరియా ఇవ్వాలని కోరుతూ పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీల నిరసన మంగళవారం కూడా కొనసాగింది. సభ ప్రారంభం కావడానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని మకర్ ద్వారం వద్ద తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘురాంరెడ్డి, కడియం కావ్య, బలరాంనాయక్, వంశీకృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్, రఘువీర్‌రెడ్డి, సురేశ్ షెట్కార్ సహా ఇతర ఇండియా కూటమి ఎంపీలు ధర్నా - మిగతా2లో

# మనమంతా ఏకం కావాలి

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్న ఎన్డీయే ఒక పక్కన, అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించే, రాజ్యాంగబద్ధ సంస్థలను పరిరక్షించే ఇండియా కూటమి మరోవైపు ఉన్నాయని అన్నారు, ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించిన తరువాత రేవంత్‌రెడ్డి తన నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు.



**మనమంతా ఏకం కావాలి**

ఇండియా కూటమి రాజకీయ పార్టీలకు అతీతంగా, వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపికచేసిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. 'దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన, ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దిన పీవీ నరసింహారావు తరువాత తెలంగాణకు చెందిన వ్యక్తి రెండో అత్యున్నత పదవికి పోటీకి ప్రకటించడం మనందరికీ గర్వకారణం. తెలుగు ప్రజలుగా రాజకీయాలకు అతీతంగా ఆత్మప్రబోధనానుసారం ఓటు వేయాలి. ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత తెలుగువారందరిది. మొత్తం 42 మంది లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులం ఒకతాటిపైకి వచ్చి మద్దతు ప్రకటించాలని కోరుతున్నా. టీడీపీ, బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, ఎంఐఎం, జనసేన పార్టీల నాయకులు చంద్రబాబు, కె.చంద్రశేఖర్‌రావు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అసదుద్దీన్ ఒవైసీ, పవన్ కళ్యాణ్‌ను తెలంగాణ ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నా. బీజేపీ పార్లమెంట్ సభ్యులను, ఉభయ కమ్యూనిస్టు పార్టీలను కూడా కోరుతున్నా. రాజకీయాలకు అతీతంగా మనం ఏకం కావాల్సిన సందర్భం ఇది'అని రేవంత్ చెప్పారు.

**తమిళ, తెలుగు రాష్ట్రాల మధ్య పోటీకాదు**

'1991లో ప్రధాని రేసులో ఉన్న పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీగా పోటీ చేసినపుడు.. కాంగ్రెస్, టీడీపీ సిద్ధాంతపరంగా పూర్తి వైరుధ్యం ఉన్నప్పటికీ ఎన్టీఆర్ ఆరోజు పీవీపై పోటీ పెట్టకుండా రాజకీయ విజ్ఞతను ప్రదర్శించారు. ఈరోజు ఒక తెలుగు వ్యక్తి ఉపరాష్ట్రపతి అయ్యే అవకాశం, ఆ తరువాత రాష్ట్రపతిగా ఎన్నికయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో పార్టీలు విజ్ఞత ప్రదర్శించాలి'అని రేవంత్‌రెడ్డి చెప్పారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా మీరు ఉభయ రాష్ట్రాల్లోని పార్టీ నాయకులను వ్యక్తిగతంగా కలుస్తారా? అని అడిగిన ప్రశ్నకు సీఎం స్పందిస్తూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతునివ్వా లని బహిరంగంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా అని బదులిచ్చారు. బీఆర్ఎస్‌ను ఎలా మద్దతు అడుగుతారని ప్రశ్నించగా.. 'జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కాదు. పార్టీ సభ్యత్వం లేదు. కాంగ్రెస్ ఎంపిక చేయలేదు. ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి'అని అన్నారు. ఇది తమిళ, తెలుగు రాష్ట్రాల మధ్య పోటీ కాదని వ్యాఖ్యానించారు. ఓబీసీ బండారు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని డిమాండ్ చేసిన మీరు.. ఇప్పుడు ఓబీసీ వ్యక్తిని ఎన్డీయే నిలబెడితే ఎందుకు వ్యతిరేకిస్తున్నారన్న ప్రశ్నకు సీఎం స్పందిస్తూ 'జస్టిస్ సుదర్శన్‌రెడ్డి బలహీన వర్గాలకు బలమైన గొంతుక. రాష్ట్రపతి వద్దనున్న బీసీల రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుంటున్న ఎన్డీయే అభ్యర్థి, బలహీనవర్గాల వ్యక్తా.? బలహీనవర్గాలకు అండగా నిలబడాల్సిన వ్యక్తా'అని సీఎం ఎదురు ప్రశ్నించారు

# పడకేసిన అభివృద్ధే మైనస్

రాజమండ్రి

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై పడిన ముద్రను చెరిపేసుకోవాల్సి ఉంది. ఒకేసారి ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో నెంబర్ వన్ గా నిలిచిన జగన్ డెవలెప్ మెంట్ విషయంలో మాత్రం వెనకపడ్డారనే చెప్పాలి. పోర్టులు, మెడికల్ కళాశాలలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేసినప్పటికీ ఆయనకు అభివృద్ధికి సంబంధించి మాత్రం బ్యాక్ బెంచ్ కే పరిమితమయ్యారు. ఆ ముద్రను మాత్రం చెరపేసుకోవాలని వైసీపీ కార్యకర్తలే కోరుతున్నారు. ముఖ్యంగా పారిశ్రామిక సంస్థలతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి పెట్టడంలో ముందుండేలా ఎన్నికల హామీలను అమలు చేయాలని కూడా కార్యకర్తలు కోరుకుంటున్నారు.. తన ఆలోచనలు ఎలా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను కూడా అనుసరిస్తానని చెప్పగలగాలి. మొన్నటి ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కూడా ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వచ్చినప్పటికీ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెప్పి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. అదే పంథాను జగన్ కూడా వచ్చే ఎన్నికల్లో అనుసరించి, ప్రజలకు వివరించగలిగితేనే ప్రజలు కూడా విశ్వసించే అవకాశముందని కార్యకర్తలు గట్టిగా నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లో హామీల విషయంలో ఎంత నిక్కచ్చిగా ఉంటారో అలాగే అభివృద్ధికి సంబంధించిన హామీలను కూడా జనం ముందుంచడంలో జగన్ ముందుండాలని క్యాడర్ కోరుకుంటుంది.ఒకరకంగా చెప్పాలంటే పోలవరం ప్రాజెక్టు విషయంలో జగన్ మనసులో మరో అభిప్రాయానికి తావులేదు. అదే సమయంలో రాజధాని అమరావతి విషయంలోనూ అదే స్టాండ్ ను బయటపెట్టగలగాలి. తాను అధికారంలోకి వచ్చినా అమరావతి రాజధాని నిర్మాణం కొనసాగుతుందని చెప్పాలి. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారు. గతంలో మూడు రాజధానులంటూ చేసిన ప్రతిపాదనను మూడు ప్రాంతాల వారు విశ్వసించ లేదనడానికి గత ఎన్నికల ఫలితాలే ఉదాహరణ. వచ్చే ఎన్నికల్లోనూ దానిపై ఏమీ మాట్లాడకోకుండా తప్పించుకోవాలని చూస్తే ముఖ్యంగా మధ్య, ఎగువ మధ్య తరగతి, కోస్తాంధ్ర ప్రజల నుంచి జగన్ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్న హెచ్చరికలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి జగన్ తన వాదనకే కట్టుబడి ఉంటారా? లేదా? అన్నది ఆయనకే వదిలేయాల్సి ఉంది

## ఎనర్జీ ఆడిట్‌లో తొలి ఆలయం గుట్ట

హైదరాబాద్, యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి నాలుగు ఐఎసఓ సర్టిఫికేషన్ పురస్కారాలు లభించాయి. దేశంలోనే ఎనర్జీఆడిట్ నిర్వహించిన మొట్ట మొదటి ఆలయంగా గుట్ట రికార్డు సొంతం చేసుకుంది. స్వామివారి అన్న, ప్రసాదాల్లో అత్యున్నత ప్రమాణాలు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంతృప్తికరమైన దైవదర్శనం తదితర అంశాలకు ఈ నాలుగు అవార్డులు లభించాయి. గత రెండు నెలలుగా హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఆధ్వర్యంలో ఐఎసఓ ఇన్‌స్పెక్షన్ సర్టిఫికేషన్, ఆడిట్‌ను గుట్టలో విజయవంతంగా నిర్వహించారు. కాగా ఈ ఐఎసఓ సర్టిఫికెట్లను సచివాలయంలో మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, సీఎస్ రామకృష్ణా రావు సమక్షంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, దేవాదాయశాఖ కమిషనర్, యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్ రావులకు అందచేశారు. కాగా, యాదగిరిగుట్ట ఆలయ ఖజానాకు 28 రోజుల్లో రూ.2.35 కోట్ల హుండీ ఆదాయం సమకూరింది. భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను మంగళవారం కొండకింద వ్రత మండపంలో లెక్కించారు.

## తెలంగాణపై కేంద్రం వివక్ష




-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'మా వాటా మాకు ఇవ్వండి – తెలంగాణ రైతుల్ని కాపాడండి' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ ఆందోళనలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంకగాంధీ పాల్గొని మద్దతు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్వహిస్తున్న యూరియా పోరాటానికి అండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం సభలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్లకార్డు చేతబట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూరియా సమస్య పరిష్కారం కోసం ఢిల్లీలో ఆందోళన కార్యాచరణపై ఎంపీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. తెలంగాణకు యూరియా ఇవ్వాలంటూ నిరసన, ఆందోళన చేపడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులనూ కలిసి సమస్యలు వివరిస్తున్నారు. మంగళవారం కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు కాంగ్రెస్ ఎంపీలు వినతిపత్రం అందజేశారు. వారంలో 62 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణకు ఇస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీలు తెలిపారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయండి

-మొదటిపేజీ తరువాయి

కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు. స్థూలంగా వివరాలు ఇవీ..

**నిబంధనల ప్రకారమే నిర్మాణం**

"కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నిబంధనల ప్రకారమే జరిగింది. ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏదో ఒక సాకుతో ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నించింది. ఎన్నికల ప్రచారంలో కూడా దానిపై విమర్శలు గుప్పించింది. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజీ ఒక పియర్ కుంగింది. దీనికి డిజైనింగ్, ఇంజినీరింగ్‌తో ఎలాంటి సంబంధంలేదు.

**కమిషన్ మమ్మల్ని తప్పుదోవపట్టించింది**

గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పనలో వచ్చిన పేరును దెబ్బతీయాలన్న ఏకైక లక్ష్యంతో 2014 నుంచి 2023 దాకా మా హోదాలకు సంబంధించిన గత ప్రవర్తనపై ఈ ప్రభుత్వం విచారణకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అది కమిషన్స్ ఆఫ్ ఎంక్వైరీ చట్టానికి విరుద్ధం. అలా నియమించే పరిధి ప్రభుత్వానికి లేదు. ఈ చట్టం కింద ఏర్పాటైన కమిషన్‌లకు న్యాయ విచారణలు నిర్వహించే పరిధి లేదు. అవి కేవలం వాస్తవాలను వెల్లడించాలి. గత ప్రవర్తన ఆధారంగా బాధ్యతలను నిర్ధారించలేవు. కానీ కమిషన్ మా ప్రతిష్ఠను ప్రభావితం చేసేలా నివేదిక రూపొందించింది. సాక్షిగా మాకు సమన్లు జారీ చేయడం ద్వారా జస్టిస్ ఘోష్ కమిషన్ మమ్మల్ని తప్పుదోవపట్టించింది. నివేదిక ఓ వ్యక్తి ప్రతిష్ఠపై దుష్ప్రభావం చూపుతుందన్నప్పుడు నోటీసు జారీ చేయడంతోపాటు ఆ వ్యక్తికి సాక్షులను ప్రశ్నించే అవకాశం కల్పించాలి. అలా అవకాశం ఇవ్వకుండా నివేదిక సమర్పించడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం. జస్టిస్ ఘోష్ కమిషన్ గత నెల 31న ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక పక్షపాతంతో, ముందస్తు నిర్ణయాలతో, మా పరువుకు నష్టం కలిగించే వ్యాఖ్యలతో ఉంది. ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఈనెల 4న నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ నేపథ్యంలో ఇలా చెప్పవలసి వచ్చింది. నివేదిక కాపీని మాకు అందజేయకుండా ప్రభుత్వం.. మీడియా ప్రచురణలకు ఇవ్వడం దురుద్దేశపూరితం. సాధారణ ప్రజల దృష్టిలో మమ్మల్ని అప్రతిష్ఠపాల్జేయడమే. అందుకే నివేదికను రద్దుచేయాలి" అని వారు పిటిషన్‌లలో విజ్ఞప్తి చేశారు.

# ఉపరాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

న్యూఢిల్లీ:

'ఏ రాజకీయ పార్టీతో నాకు సంబంధం లేదు. ఏ పార్టీలో నాకు సభ్యత్వం లేదు. రాజకీయాలతో సంబంధం లేని వారిని ఎన్నుకోవాలని వాళ్లు భావించినట్లుంది. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల ఎంపీలను వ్యక్తిగతంగా కలిసి, నా అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని, ఓటు వేయాలని కోరతా. దేశ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తా' ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అనూహ్య నిర్ణయం తీసుకుంది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బూచిరెడ్డి సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ఇండియా కూటమి నేతలతో కలిసి ఈ మేరకు ప్రకటన చేశారు. దేశంలో రెండో అత్యున్నత పదవికి జరగనున్న ఈ ఎన్నికలను 'సైద్ధాంతిక యుద్ధం'గా ఖర్గే అభివర్ణించారు. అందుకే విపక్షాలన్నీ ఐక్యంగా పోటీ పడుతున్నాయన్నారు. కాగా అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పక్ష అభ్యర్థి, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌తో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పోటీ పడనున్నారు. సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డి, రాధాకృష్ణన్‌లు బుధవారం తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ (పార్లమెంటు పాత భవనం)లో ఇండియా కూటమి సమావేశం జరగనుంది.

**ఏకగ్రీవ నిర్ణయం**

మంగళవారం మధ్యాహ్నం ఖర్గే నివాసంలో, ఆయన అధ్యక్షతన జరిగిన ఇండియా కూటమి భేటీకి విపక్ష పార్టీల నేతలు శరద్‌పవార్, సంజయ్ రౌత్, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, డెరిక్ ఓబ్రియెన్, కనిమొళి, తిరుచ్చి శివ, జాన్ బ్రిట్టాస్, ధర్మేంద్ర యాదవ్, ప్రమోద్ తివారీ, రజని పాటిల్, అర్వింద్ సావంత్, ఎంఏ బేబీ తదితరులు హాజరయ్యారు. అంతా కలిసి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును విపక్ష కూటమి అభ్యర్థిగా ఖరారు చేస్తూ ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఇండియా కూటమి నుంచి వైదొలగిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కూడా ఈ నిర్ణయానికి మద్దతు ప్రకటించింది. ఈ సమావేశానంతరం ఖర్గే విపక్షాల సంయుక్త ప్రకటనను మీడియాకు చదివి విన్పించారు.

**పేదల పక్షపాతి**

'సుదర్శన్ రెడ్డి దీర్ఘకాలం పాటు న్యాయ సేవలందించారు. దేశంలోని ప్రఖ్యాత, ప్రగతిశీల న్యాయవేత్తలలో ఒకరు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విశిష్టమైన సేవలు అందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం పోరాడారు. ఆయన తీర్పుల్లో పేదల పక్షపాతం స్పష్టంగా కనిపిస్తుంది. రాజ్యాంగ పరిరక్షణ, ప్రాథమిక హక్కుల కాపాడేందుకు కృషి చేశారు. విపక్ష పార్టీలన్నీ ఒకే పేరుకు అంగీకారం తెలపడం సంతోషంగా ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వంపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం. ఎప్పుడైతే ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ముప్పు ఎదురవుతుందో అప్పుడు విపక్షాలన్నీ ఏకమై ఇందుకు వ్యతిరేకంగా పోరాడతాయి..'అని ఖర్గే పేర్కొన్నారు.

**దక్షిణాది వర్సెస్ దక్షిణాది!**

జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో అనివార్యమైన ఉప రాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే చివరివరకు ప్రయత్నించింది. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలను రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరింది. ఏ కూటమిలోనూ లేని వైఎస్సార్‌సీపీ, బీజేడీ వంటి పార్టీల అధినేతలతో ఈ మేరకు బీజేపీ నేతలు చర్చలు జరిపారు. మంగళవారం సైతం రాధాకృష్ణన్ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ పిలుపునిచ్చింది. అయితే ఆ విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి దక్షిణాది రాష్ట్రానికే చెందిన రాజకీయేతర వ్యక్తిని బరిలో దింపాలని నిర్ణయించింది. ఊహించని విధంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. తద్వారా ఉప రాష్ట్రపతి ఎన్నికను దక్షిణాది వర్సెస్ దక్షిణాది అన్నట్టుగా మార్చివేసింది. ఎన్డీయే తమ అభ్యర్థిగా..తమిళనాడుకు చెందిన, ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దింపిన నేపథ్యంలో.. డీఎంకే ఆయన వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకే బలం**

ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి లోక్‌సభ, రాజ్యసభలో కలిపి మొత్తం 782 మంది ఓటర్లు ఉన్నారు. ఎవరైనా గెలవాలంటే 394 ఓట్లు అవసరం. కాగా ఎన్డీఏకు లోక్‌సభలో 293 మంది, రాజ్యసభలో 129 మంది సభ్యుల (మొత్తం 422) మద్దతు ఉంది. ఇండియా కూటమికి లోక్‌సభలో 234 మంది, రాజ్యసభలో 96 మంది (మొత్తం 330) మద్దతు ఉంది. ఇక ఏ కూటమికీ చెందనివారు 30 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం ఎన్డీఏ ఆధిక్యం సుస్పష్టంగా ఉన్నప్పటికీ, ఎన్నిక ఏకగ్రీవం కాకుండా ప్రతిపక్షాలు తమ అభ్యర్థిని బరిలోకి దింపాయి. వ్యవసాయ కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి.. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి 1946 జూలై 8న రంగారెడ్డి జిల్లా కందుకూరు రెవెన్యూ మండలం ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం గ్రామంలో బూచిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, అనసూయమ్మ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. సుదర్శన్‌రెడ్డికి భార్య పద్మారెడ్డి, ఇద్దరు కుమారులు శశిధర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, కుమార్తె సుమిత (ప్రస్తుతం అమెరికాలో) ఉన్నారు. ఆయన ఆకుల మైలారం గ్రామంతో పాటు యాచారం మండలం కుర్మిద్దలోని తన బంధువుల ఇంట్లో ఉంటూ ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆ తర్వాత పదో తరగతి వరకు హైదరాబాద్ శాలిబండలోని రిఫైన్ ఎయిడెడ్ స్కూల్‌లో చదివారు. నగరంలోని వివేకవర్ధిని కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా వర్సిటీలో ఎల్ఎల్‌బీ చదివారు. 1971లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా పనిచేశారు. సిటీ సివిల్ కోర్టు (హైదరాబాద్), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు కేసుల్లో సమర్థవంతమైన వాదనలు వినిపించారు. 1988 ఆగస్టు 8న హైకోర్టులో రెవెన్యూ శాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది (1988%–%1990)గా నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గా స్వల్పకాలం విధులు నిర్వర్తించారు. ఏవీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలకు కార్యదర్శిగా, కరస్పాండెంట్‌గా పనిచేశారు. 1993%–%94 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబర్ 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. 2007 జనవరి 12న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి.. 2011 జూలై 8న పదవీ విరమణ పొందారు. 2013లో లోక్‌పాల్, లోకాయుక్త చట్టం ఆమోదం పొందిన తర్వాత అదే ఏడాది గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. అయితే వ్యక్తిగత కారణాలతో అదే ఏడాది ఆ పదవి నుంచి వైదొలిగారు.

**అందరి మద్దతూ కోరతా**

ఢిల్లీలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
ఘన స్వాగతం పలికిన విపక్ష పార్టీల ఎంపీలు

జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రఘురాంరెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్‌లతో పాటు రాజీవ్ శుక్లా సహా ఇతర విపక్ష పార్టీల ఎంపీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి తనను ఎంపిక చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల ఎంపీలను వ్యక్తిగతంగా కలిసి, తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా, ఓటు వేయాల్సిందిగా కోరతానని చెప్పారు. దేశ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రఘురామిరెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్‌లతో పాటు రాజీవ్ శుక్లా సహా ఇతర విపక్ష పార్టీల ఎంపీలు ఘనస్వాగతం పలికారు.

**ఆకుల మైలారంలో ఆనందోత్సాహాలు**

కందుకూరు: జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన స్వగ్రామమైన ఆకుల మైలారంలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక యువత బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తమ గ్రామంలో పుట్టి పెరిగిన వ్యక్తి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికవడంతో ఆనందంగా ఉందని వారన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న ఆయన.. గ్రామ పరిధిలోని మాలగూడ సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఓ ఇల్లు నిర్మించుకున్నారు. అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చి వరి పంట, పండ్ల తోటలు పరిశీలించి వెళ్తుంటారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం

**న్యూఢిల్లీ**

భారత్‌లో ఆన్‌లైన్ గేమింగ్‌కు నూకలు చెల్లాయి. నెటిజన్లను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సర్వనాశనం చేస్తున్న ఈ భూతానికి సమాధి కట్టే దిశగా కేంద్రం కీలక చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా ఆన్‌లైన్ మనీ గేమింగ్ సేవలు అందించే ప్లాట్‌ఫాంలపై అతి త్వరలో నిషేధం విధించనుంది. ఈ మేరకు ఆన్‌లైన్ ప్రమోషన్, నియంత్రణకు ఉద్దేశించిన 'రెగ్యులేషన్, ప్రమోషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్'బిల్లుకు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదముద్ర వేసింది. ఆన్‌లైన్ గేమ్ యూజర్లు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకుంటూ ఈ దిశగా కఠిన చర్యలకు ఉపక్రమించింది. ముఖ్యంగా యూజర్లకు నగదు ప్రోత్సాహకాలను ఎరగా వేస్తున్న గేమింగ్ ప్లాట్‌ఫాంలపై ఉక్కుపాదం మోపనుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం చట్టబద్ధమైన ని యంత్రణ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. ఒక ఆన్‌లైన్ గేమింగ్ నగదు బెట్టింగ్ పరిధిలోకి వస్తుందా, రాదా అన్నది తేల్చే పూర్తి అధికారాలు దానికి కట్టబెట్టనున్నారు.
"దేశా న్ని పట్టి పీడిస్తున్న నగదు అక్రమ చెలామణీ (మనీ లాండరింగ్), అక్రమ ఆర్థిక లావాదేవీలు, సైబర్ క్రైమ్ వంటి పలు జాఢ్యాలకు ఈ ఆన్‌లైన్ నగదు బెట్టింగ్‌లు ఊతమిస్తున్నట్టు తేలిన నేపథ్యంలో కఠిన చర్యలకు ప్రధాని నరేంద్ర మోదీ పచ్చజెండా ఊపారు. ఈ బిల్లును బుధవారమే పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు"అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. "ఆన్‌లైన్ బెట్టింగులు పౌరులకు పూడ్చుకోలేని ఆర్థిక నష్టం మిగులుస్తున్నాయి. డిప్రెషన్ల వంటి మానసిక సమస్యలకు లోనై చాలామంది ఆత్మహత్యల దాకా వెళ్తున్నారు"అని గుర్తు చేశాయి.

**బిల్లులోని కీలకాంశాలు...**




రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు, బాధ్యులకు మూడేళ్ల కఠిన జైలు శిక్ష, రూ.కోటి దాకా జరిమానా.
పదేపదే ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ఐదేళ్ల దాకా జైలు శిక్ష పడుతుంది.
వాటిని ప్రచారం చేసే వ్యక్తులు, సంస్థలకు రెండేళ్ల దాకా జైలు, రూ.50 లక్షల దాకా జరిమానా
ఇలాంటి గేమింగ్ సంబంధిత నిధులను ప్రాసెస్ చేయకుండా బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై నిషేధం
ఇలాంటి వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాంలకు వాణిజ్య ప్రకటనలను కూడా పూర్తిగా నిషేధిస్తారు
నమోదు కాని, అక్రమ గేమింగ్ ప్లాట్‌ఫాంలపై ఉక్కుపాదం మోపుతారు
ఇ%-%స్పోర్ట్స్, క్యాండీ క్రష్ వంటి నైపుణ్యాధారిత ఆన్‌లైన్ గేమ్స్ తదితరాలను ఇతోధికంగా ప్రోత్సహిస్తారు
ఇలాంటి గేమ్స్ ఆడేవారిని మాత్రం శిక్షల పరిధి నుంచి తప్పించారు. వారిని బాధితులుగా పరిగణించాలని నిర్ణయించారు.

**మంత్రివర్గం ఇతర నిర్ణయాలు**

రూ.8,307 కోట్లతో ఆరు వరుసల భువనేశ్వర్ బైపాస్ ప్రాజెక్టుకు, రూ. 1,507 కోట్లతో రాజస్తాన్‌లోని కోటా%-%బుందీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇవి పరిశ్రమకు, వర్తక, విద్యా రంగాలకు ఎంతగా నో ప్రోత్సాహమివ్వడంతో పాటు ఇతోధికంగా ఉపాధి కల్పించే చర్యలంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొనియాడారు.

**ఇప్పటికే పలు చర్యలు**

జూదంగా మారిన ఆన్‌లైన్ బెట్టింగ్, గేంబ్లింగ్ ప్లాట్‌ఫాంలను నిషేధించేందుకు మోదీ సర్కారు కొన్నేళ్లుగా కీలక చర్యలు తీసుకుంటూ వస్తోంది...
2022%-%2025 జూన్ నడుమ ఇలాంటి 1,524 ప్లాట్‌ఫాంలను నిషేధించింది.
ప్రస్తుతం ఐటీ చట్టం, 2000, ఐజీఎస్టీ చట్టం ప్రకారం నమోదు కాని, విదేశీ, చట్టాలను ఉల్లంఘించే ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫాంలను నిషేధించేలా మధ్యవర్తి సంస్థలకు సూచించే అధికారం జీఎస్టీ నిఘా విభాగం డీజీ చేతిలో ఉంది.
ఆన్‌లైన్ మనీ గేమింగ్ సప్లయర్లను ఐజీఎస్టీ చట్టం ప్రకారం కేంద్రం నియంత్రిస్తోంది.
ఇలాంటి గేమింగ్ ప్లాట్‌ఫాంలను 2023లో 28 శాతం జీఎస్టీ పరిధిలోకి తెచ్చారు.
వీటిద్వారా గెలుచుకునే నగదు మొత్తాలపై ఆదాయ పన్నును 2025 ఆర్థిక సంవత్సరం నుంచి 30 శాతానికి పెంచారు.
విదేశీ గేమింగ్ ఆపరేటర్లను కూడా భారత చట్టాల పరిధిలోకి తెచ్చారు.
2023 నుంచి అమల్లోకి వచ్చిన భారత న్యాయసంహిత ప్రకారం అనధికారిక బెట్టింగ్‌ను క్రిమినల్ నేరంగా పరిగణిస్తారు. దీనికి ఏడేళ్ల దాకా జైలుశిక్షతో పాటు భారీ జరిమానాలు విధిస్తారు.

# నెహ్రూ వల్ల రెండు సార్లు దేశ విభజన

**న్యూఢిల్లీ**

దివంగత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సొంత ప్రతిష్ట పెంచుకోవడానికి దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడ్డారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. పాకిస్తాన్‌తో నెహ్రూ కుదుర్చుకున్న సింధూ జలాల ఒప్పందంతో మనకు పూడ్చలేని నష్టం జరిగిందన్నారు. అప్పటి మంత్రివర్గాన్ని గానీ, పార్లమెంట్‌ను గానీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఈ ఒప్పందంపై ఆమోదముద్ర వేశారని విమర్శించారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎన్డీఏ ఎంపీలకు మోదీ పిలుపునిచ్చారు. దేశానికి.. ప్రధానంగా రైతన్నలకు నష్టం చేకూర్చేలా నెహ్రూ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిపివేశామని గుర్తుచేశారు. నెహ్రూ నిర్వాకం వల్ల రెండుసార్లు దేశ విభజన జరిగిందన్నారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో భారత్‌ను విభజించారని, సింధూ నదిని ముక్కలు చేసి దేశాన్ని మరోసారి విభజన తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. అధికార ఎన్డీయే తరఫున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సి.పి.రాధాకృష్ణన్‌ను ప్రధాని మోదీ మంగళవారం ఎన్డీయే ఎంపీలకు పరిచయం చేశారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ ఆధ్వర్యంలో రాధాకృష్ణన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ ఏం చెప్పారంటే...

**రాద్ధాంతం ఎందుకని దబాయింపు**

"సింధూ నదిలో 80 శాతానికి పైగా నీటిని పాకిస్తాన్‌కే అప్పగించారు. మన రైతులను దగా చేశారు. అప్పటి జనసంఘ్ ఎంపీ అటల్ బిహారీ వాజ్‌పేయి సహా పలువురు పార్లమెంట్ సభ్యులు నెహ్రూ నిర్ణయాన్ని తప్పుపట్టారు. నిరసన వ్యక్తంచేశారు. దీనిపై పార్లమెంట్‌లో రెండు గంటలపాటు చర్చ జరిగింది. కొన్ని బకెట్ల నీరు పోతే రాద్ధాంతం ఎందుకని నెహ్రూ దబాయించారు. పైగా లద్దాఖ్‌లో మన భూభాగాన్ని చైనా ఆక్రమించుకుంటే చూసీచూడనట్లు వదిలేశారు. అక్కడ గడ్డి పరక కూడా పెరగదని వ్యంగ్యంగా మాట్లాడారు. చేసిన పొరపాటును నెహ్రూ



కొన్నిరోజులకు ఒప్పుకున్నారు. సింధూ నది జలాల ఒప్పందం కుదుర్చుకుంటే పాకిస్తాన్‌తో ఇతర సమస్యలు పరిష్కారం అవుతాయని భావించానని, కానీ, అలా జరగలేదని ఒక సహచరుడితో అన్నారు. నెహ్రూ హయాంలో చేసిన తప్పిదాలను సరి చేస్తున్నాం" అని అన్నారు.

**సరిపడా విదేశీ మారకద్రవ్య నిల్వలు**

"ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ సంస్థ ఇండియా క్రెడిట్ రేటింగ్‌ను ఇటీవల అప్‌గ్రేడ్ చేసింది. మన ఆర్థిక వ్యవస్థ ప్రగతికి ఇదొక నిదర్శనం. దీనివల్ల మన దేశానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయి. జీఎస్టీలో తదుపరి తరం సంస్కరణలు తీసుకొస్తామని,

**జీఎస్టీ రేట్లను సరళీకృతం చేస్తామంటూ**

ఎర్రకోట నుంచి చేసిన ప్రకటనను స్టాక్‌మార్కెట్ స్వాగతించింది. సెన్సెక్స్ వరుసగా రెండు రోజులు ర్యాలీ చేసింది. మన ఆర్థిక వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉంది. ప్రపంచంలోని అత్యంత రద్దీ ఎయిర్‌పోర్టుల్లో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ కూడా ఉంది. విదేశీ మారకద్రవ్య నిల్వలకు ఢోకా లేదు. సరిపడా నిల్వలు మన దగ్గర ఉన్నాయి" అని అన్నారు.

**రాజకీయాలతో రాధాకృష్ణన్ ఆడుకోలేదు**

"ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడం హర్షణీయం. ఆయన ఎంతో నిరాడంబరంగా జీవిస్తారు. దశాబ్దాలుగా ప్రజాసేవకు అంకితమయ్యారు. క్రీడల్లో ఆయనకు ఎంతో ఆసక్తి ఉన్నప్పటికీ రాజకీయాలతో ఏనాడూ ఆడుకోలేదు. రాధాకృష్ణన్‌తో నాకు నాలుగు దశాబ్దాలుగా అనుబంధం ఉంది. మాకు నల్లజుట్టు ఉన్నప్పటి నుంచి పరస్పరం మంచి పరిచయం ఉంది. ప్రజాసేవ అంటే ఆయనకు అమితమైన అనురక్తి. వివిధ స్థాయిలో ప్రజలకు సేవలందించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో రాధాకృష్ణన్‌ను గెలిపించాలని అన్ని రాజకీయ పార్టీలకూ విజ్ఞప్తి చేస్తున్నా. ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకుందాం. అందుకు సహకరించాలని ప్రతిపక్షాలను కోరుతున్నా" అని అన్నారు.

# ఒక్కరోజే 30 సెంటీమీటర్ల వాన

**ముంబై**

ముంబై వరుసగా రెండో రోజూ తడిసిముద్దయింది. మంగళవారం రికార్డు స్థాయిలో 30 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వర్షాలకు సంబంధించిన వివిధ ఘటనల్లో మొత్తం పది మంది ప్రాణాలు కోల్పోయారు. మిత్తి నదికి వరద పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాల్లోని సుమారు 500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.
కుండపోత వానల కారణంగా రోడ్డు, రైలు, విమాన సర్వీసులపైనా ప్రభావం తీవ్రంగా పడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వీధులు నదులను తలపించాయి. వాహనదారులు, ప్రయాణికులు నడుములోతు వరదలోనే ముందుకు సాగాల్సి వచ్చింది. రైలు మార్గాలపై కొన్ని ప్రాంతాల్లో 8 సెంటీమీటర్ల మేర వరద చేరడంతో సెంట్రల్ రైల్వే నడిపే అత్యంత కీలకమైన సబర్బన్ సర్వీసులను రద్దు చేసింది. దీంతో, ప్రయాణికులు ఎక్కడివారక్కడే ఉండిపోయారు. రైళ్లు పట్టాలపైనే నిలిచిపోవడంతో జనం బయటకు దూకి వరద నీళ్లలోనే గమ్యస్థానాలకు కాలినడకన బయలుదేరారు. స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ



కార్యాలయాలు పనిచేయలేదు. బాంబే హైకోర్టు సైతం మధ్యాహ్నం 12.30 గంటల వరకే పనిచేసింది. సెంట్రల్ రైల్వే దూరప్రాంత రైలు సర్వీసులను రీషెడ్యూల్ లేదా రద్దు చేసింది. ఛత్రపతి శివాజీ టెర్మినస్%-%థానే మధ్యలో దాదాపు 8 గంటల తర్వాత రాత్రి 7.30 గంటల సమయంలో రైళ్ల రాకపోకలు ప్రారంభమయ్యాయి. సీఎస్ఎంటీ%-%మన్‌ఖుర్ద్ హార్బర్ లైన్‌లో రైళ్లు మాత్రం నిలిచిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయానికి 253 విమానాల టేకాఫ్, మరో 163 విమానాల ల్యాండింగ్ ఆలస్యమైంది. దృగ్గోచరత సరిగాలేక 8 విమానాలను దారి మళ్లించినట్లు ముంబై ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు.

**నిలిచిన మోనో రైళ్లు**

సుమారు 700 మందితో మంగళవారం సాయంత్రం బయలుదేరిన మోనో రైళ్లు రెండు అర్ధంతరంగా నిలిచిపోవడంతో ప్రయాణికులు హాహాకారాలు చేశారు. మైసూర్ కాలనీ%-%భక్తి పార్క్ స్టేషన్ల మధ్యన ఉండగా 6.15 గంటల వేళ విద్యుత్ సరఫరా లోపంతో అర్ధంతరంగా నిలిచిపోయింది. ఏసీ పనిచేయకపోవడంతో అందులో ఉన్న 582 మంది గంటపాటు ఉక్కిరిబిక్కిరియ్యారు. స్పృహతప్పిన కనీసం 15 మందిని ఆస్పత్రిలో చేర్పించారు. ఫైర్, మున్సిపల్ సిబ్బంది ప్రయాణికులందరినీ సురక్షితంగా ఖాళీ చేయించి, బస్సులో గమ్యస్థానాలకు పంపించారని సీఎం ఫడ్నవీస్ చెప్పారు. వడాలా స్టేషన్‌కు సమీపంలో 200 మంది ప్రయాణికులతో నిలిచిపోయిన మరో మోనోరైలును అధికారులు విజయవంతంగా వెనక్కి తీసుకెళ్లారు. కాగా, వచ్చే 48 గంటలు అత్యంత కీలకమైన సమయమని సీఎం అన్నారు. ముంబై, థానె, రాయ్‌గఢ్, రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాల్లో హై అలెర్ట్ ప్రకటించామని చెప్పారు.

## పత్తి దిగుమతిపై సుంకం రద్దు



**న్యూఢిల్లీ**

అమెరికా సుంకాల దెబ్బకు కకావికలమైన భారతీయ వస్త్ర పరిశ్రమను కాపాడేందుకు కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. పొడుగు పింజ పత్తిపై 2022లో విధించిన 11\ దిగుమతి సుంకాన్ని సెప్టెంబరు 30వరకు నిలిపేసింది. భారత వస్త్ర పరిశ్రమల సమాఖ్య చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం వెలువడింది. మూడేళ్ల క్రితం తన ఆదాయాన్ని పెంచుకొనేందుకు, దేశీయంగా పొడుగు పింజ పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్రం ఈ సుంకాన్ని విధించింది. ఇప్పుడు అమెరికాతో సుంకాల వివాదాన్ని పరిష్కరించుకొనే ప్రయత్నాలు కొలిక్కిరాని నేపథ్యంలో దేశీయ వస్త్ర వ్యాపారాన్ని కాపాడుకొనే ప్రయత్నంలో భాగంగా దాన్ని తాత్కాలికంగా నిలిపేసింది. దీనివల్ల ఆస్ట్రేలియా, అమెరికా పత్తి రైతులకు ఊరట లభించనుంది. ఇది భారతీయ వస్త్ర వ్యాపారులకు కూడా శుభవార్తే. వారికి తక్కువ ధరకు నాణ్యమైన అమెరికా పొడుగు పింజ పత్తి లభించనుంది. తక్కువ ధరకు నాణ్యమైన వస్త్రాలు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది.

## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా



న్యూ ఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే (ఔఈఊఖా–5) 2019?21 నివేదిక ప్రకారం.. 15–49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవి ధంగా 15–19 ఏళ్ల యువతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.

అనీమియా అంటే ఏంటీ..?

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట వేయొచ్చని చెబుతున్నారు.

అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ ః12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి. ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి.సహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనే అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచుగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనూ రక్తహీనతను తగ్గించొచ్చు, బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.అలాగే, రక్తంలో హెమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా స్థాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

# సంపాదకీయం

## భావి భారత్ ఆవిష్కర్త

40 ఏళ్ల వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అప్పట్లో చిన్నవయస్కులైన నేతల్లో ఒకరు. అలాగే ఆయన తాత, నెహ్రూ కుటుంబంలో... జవహర్‌లాల్ తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి వయసు 58 సంవత్సరాలు, ఆయన తల్లి ఇందిరా గాంధీ 1966లో మొదటిసారి ప్రధానమంత్రి అయినప్పుడు ఆమె రాజీవ్ గాంధీ కంటె 8 ఏళ్ళు (48) పెద్ద. రాజీవ్‌గాంధీ 1944లో ఆగస్ట్ 20న ముంబైలో జన్మించారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించే నాటికి ఆయన తాత నెహ్రూ ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు మాత్రమే. ఆయన తల్లిదండ్రులు ఇందిరా ఫిరోజ్ లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు. 1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరా గాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షునిగానూ ఆయన బాధ్యతలు చేపట్టారు. రాజీవ్ డెహ్రాడూన్ లోని వెల్హామ్ ప్రైమరీ స్కూల్ కు కొన్నిరోజులు వెళ్లాడు. తర్వాత రెసిడెన్షియల్ డూన్ స్కూల్ కు మారిపోయాడు. అక్కడే ఆయన అనేకమందితో స్నేహపరిచయాలను పెంచు కున్నారు. అప్పుడే తమ్ముడు సంజయ్ గాంధీ కూడా ఆయనతో కలిశారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాత కేంబ్రిడ్జి ట్రినిటీ కళాశాలలో చేరారు. అయితే రాజీవ్ లండన్ లోని చాలా త్వరగా ఇంపీరియల్ కళాశాలకు మారిపోయారు. అక్కడే మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సు చేశారు. రాజీవ్ కు రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. ఫిలాసఫీ, రాజకీయాలు లేదా చరిత్ర గురించి పట్టించుకునే వారు కాదు. సైన్సు, ఇంజినీరింగ్ కు సంబంధించిన పుస్తకాలే ఎక్కువగా చదివే వారు. ఇంగ్లండ్ నుండి ఇండియాకు తిరిగి వచ్చాక ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్ ఎంట్రన్స్ పరీక్ష రాసి పాసై కమర్షియల్ పైలెట్ లైసెన్సు తీసుకుని, వెంటనే దేశీయ విమాన సంస్థ ఇండియన్ ఎయిర్ లైన్స్ లో పైలెట్ జీవితం ప్రారంభించారు. రాజీవ్ ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జ్ లో ఉన్న సమయం లోనే ఇంగ్లీష్ చదివే ఇటాలియన్ లేడీ సోనియాతో ఆయనకు పరిచయమై, ప్రేమగా మారి, 1968లో అక్కడే వివాహం చేసుకున్నారు. తర్వాత ఇద్దరు పిల్లలు రాహుల్, ప్రియాంకతో కలిసి వారు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంట్లో నివాసం ఉండేవారు. 1980లో సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో, తన తల్లిని అనేక సవాళ్లు చుట్టుముట్టిన పరిస్థితుల్లో రాజీవ్ రాజకీయాల్లో చేరాల్సిందిగా ఒత్తిడి బాగా పెరిగి, బలవంతంగానే ఉత్తరప్రదేశ్ లోని అమెథీ స్థానానికి పోటీ చేసి, ఉప ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ఘన విజయం సాధించారు. 1984లో అక్టోబర్ 31వ తేదీన ప్రధాన మంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ దారుణ హత్యకు గురి కావడంతో రాజీవ్ ప్రధానమంత్రిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతులు స్వీకరించాల్సి వచ్చింది. తల్లి అంత్యక్రియలు పూర్తికాగానే ఆయన లోక్ సభ ఎన్నికలకు వెళ్ళి ఫలితాల్లో అత్యంత ఘన విజయం సాధించారు. అంతకుముందు ఏడు సార్లు జరిగిన ఎన్నికల్లో కంటే రాజీవ్ హయాంలో ఎక్కువ సీట్లను సాధించారు. 508 లోక్ సభ సీట్లకు గాను 401 సీట్లు గెలుచుకున్నారు. ఆలస్యంగా, అయిష్టంగా రాజకీయాల్లో ప్రవేశించి కూడా ఇంత పెద్ద మెజార్టీ సాధించడం విశేషం. రాజీవ్ ప్రధానిగా భావి భారతదేశం ఎలా ఉండాలి అనే యోచించారు. వ్యక్తి తన కులం, పుట్టుక, మతం, రంగు మొదలైన వాటితో సంబంధం లేకుండా అభివృద్ధిని అనుభవించాలని ఆయన కోరుకున్నారు. యువతకు ఓటు హక్కును కల్పించడంలో, రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా కేంద్ర నిధులు వచ్చే విధంగా కృషి చేశారు. ఎన్నో ప్రజాహిత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. 1984, అక్టోబరు 31 న తల్లి దారుణ హత్యకు గురైన తర్వాత ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధాన మంత్రిగా పని చేశారు. రాజీవ్ ప్రధానిగా ఉన్న సమయంలో బోఫోర్స్ కుంభకోణం ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసింది. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమికి దారితీసింది. 1991మేలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నెలరోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనేకచోట్ల 250 సభల్లో మాట్లాడారు. ఆయన మే 20 మధ్యాహ్న సమయములో బయలుదేరి భువనేశ్వర్ మీదుగా, ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజక వర్గాలలో పర్యటించారు. సాయంత్రం 6.30కి వైజాగ్ నుంచి బయలుదేరి చెన్నై చేరుకొని, సాయంత్రం 8.30ని, లకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మరకతం చంద్రశేఖర్ తో కలసి గ్రాండ్ వెస్ట్రన్ ట్రంక్ రోడ్డు ఆలయ ప్రాంగణములో ఉన్న సభా ప్రాంగణానికి చేరుకున్నారు. కొద్దిసేపట్లోనే రాజీవ్‌గాంధీ మానవ బాంబు పేలుళ్లతో హతమార్చ బడ్డారు. ఎల్‌టీటీఈకి చెందిన ఆత్మాహుతి దళం బాధ్యులు నళిని, శ్రీలంక జాతీయుడైన ఆమె భర్త మురుగన్ ఎల్‌టీటీఈ ఉగ్రవాదులతో కలిసి రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నారు. మే 21న రాత్రి పది గంటల ప్రాంతంలో ఈ హత్య జరిగింది. ఈ దుర్ఘటనలో సుమారు 14 మంది హతులైనారు.

# ప్రజాజీవితంలో రేడియో పాత్ర!



రేడియో అనేది మానవ సమాజ చరిత్రలో ఒక విప్లవాత్మక మాధ్యమం. మాట, సంగీతం, వార్త, జ్ఞానం, సంస్కృతి – ఇవన్నీ కేవలం ఒక చిన్న పరికరం ద్వారా కోట్లాది ప్రజలకు చేరవేయగల శక్తి రేడియోకే ఉంది. టెలివిజన్, ఇంటర్నెట్, డిజిటల్ మీడియా విస్తరించినప్పటికీ, రేడియో ప్రత్యేక స్థానం కోల్పోలేదు. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 20న జాతీయ రేడియో దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు రేడియో ప్రయాణాన్ని, ప్రాధాన్యతను, భవిష్యత్తు అవసరాలను మనం గుర్తు చేసుకునే రోజు. రేడియో ఆవిష్కరణకు మూలం 19వ శతాబ్దంలో శాస్త్రీయ పరిశోధనలకే చెందుతుంది. 1895లో ఇటలీకి చెందిన గుల్యెల్మో మార్కోని విజయవంతంగా రేడియో తరంగాలను ప్రయోగించి ప్రపంచ వ్యాప్తంగా కొత్త యుగాన్ని తెరిపించాడు. ఆయనకే "రేడియో పితామహుడు" అనే బిరుదు లభించింది. మొదట సైనిక సమాచార మార్పిడికే ఉపయోగించిన ఈ సాంకేతికత క్రమంగా ప్రజా మాధ్యమంగా పరిణామం చెందింది. 1901లో అట్లాంటిక్ మహాసముద్రం దాటి రేడియో సంకేతాలు ప్రసారం కావడం చరిత్రలో ఒక అద్భుత ఘట్టం. భారతదేశంలో రేడియో ప్రయాణం 1923లో ప్రైవేట్‌గా బాంబేలో ప్రారంభమై, 1927లో బాంబే, కలకత్తాలలో రెగ్యులర్ ప్రసారాలు మొదలయ్యాయి. ఆ తరువాత 1936 జూన్ 8న అధికారికంగా "ఆల్ ఇండియా రేడియో" ఆవిర్భవించింది. 1957లో దీనికి "ఆకాశవాణి" అనే పేరు పెట్టబడింది. నేడు ఆకాశవాణి ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో నెట్వర్క్‌లలో ఒకటిగా 470కి పైగా కేంద్రాల ద్వారా 23 భాషల్లో, 146 మాండలికాల్లో ప్రతిరోజూ కోట్లాది శ్రోతలను చేరుకుంటోంది. సుమారు 99.20 శాతం భారత జనాభా రేడియో పరిధిలో ఉందనేది గణాంకాలు చెబుతున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో రేడియో పాత్ర అపారమైనది. 1940లలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జర్మనీలో స్థాపించిన "ఆజాద్ హింద్ రేడియో" ద్వారా దేశభక్తి సందేశాలు ప్రసారం అయ్యాయి. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల ప్రసంగాలు రేడియో ద్వారా ప్రజలకు చేరడం ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణంలో కూడా రేడియో మార్గదర్శక శక్తిగా పనిచేసింది. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ ప్రచారాలు, విద్యా అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఏకతా స్ఫూర్తిని పెంచే సంగీత, నాటక, సాంస్కృతిక ప్రసారాలు ప్రజల జీవితాన్ని ప్రభావితం చేశాయి. గ్రామీణ భారత దేశానికి రేడియో ఒక అద్భుత సహాయకుడు. విద్యుత్ లేకున్నా బ్యాటరీల ద్వారా రేడియో వినవచ్చు. చదవలేని వారికి కూడా విని జ్ఞానం పొందే మార్గం ఇది. రైతులు పంటలపై సలహాలు, వాతావరణ సూచనలు, మార్కెట్ ధరల సమాచారం రేడియో ద్వారానే పొందేవారు. విపత్తు పరిస్థితుల్లోనూ రేడియోనే అత్యంత నమ్మదగిన సమాచార వనరుగా నిలుస్తుంది. 2004 సునామీ సమయంలో, 2018 కేరళ వరదల్లో రేడియోనే కోట్ల మందికి ప్రాణాధారంగా నిలిచింది. ఆధునిక కాలంలో రేడియో రూపు మార్చుకున్నప్పటికీ ప్రభావాన్ని కోల్పోలేదు. 1999 తర్వాత ఎఫ్.ఎమ్. రేడియో ప్రవేశించడంతో నగరాలలో యువతకు ఇది ప్రధాన వినోద మాధ్యమమైంది. నేడు మొబైల్ ఫోన్లలో, ఇంటర్నెట్ యాప్‌లలో, ఉపగ్రహ రేడియో రూపంలో రేడియో చేరువైంది. 2025 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 బిలియన్లకు పైగా ప్రజలు రేడియో వింటున్నారు. ఇది రేడియో శాశ్వతతకు సాక్ష్యం. జాతీయ రేడియో దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశ్యం కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడమే కాదు. రేడియో అనేది ఇంకా సజీవంగా, ప్రజల జీవితాల్లో కీలకంగా ఉందని తెలియజేయడమే. ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది – సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినా, రేడియో ఒక మానవీయమైన, సులభమైన, అందరికీ అందుబాటులో ఉన్న మాధ్యమమని. అందువల్ల ఆగస్టు 20న జరుపుకునే జాతీయ రేడియో దినోత్సవం రేడియో వారసత్వాన్ని స్మరించుకోవడమే కాక, డిజిటల్ భవిష్యత్తులో దాని పాత్రను మరింత బలంగా చర్చించే రోజు కూడా. గతాన్ని గౌరవిస్తూ, వర్తమానాన్ని ఆస్వాదిస్తూ, భవిష్యత్తును సాంకేతికంగా మరింత బలోపేతం చేస్తూ రేడియో నిరంతరం జ్ఞానం, వినోదం, అవగాహనను అందిస్తూ మానవ సమాజానికి మార్గదర్శకంగా కొనసాగుతూనే ఉంటుంది.

# దోమకాటు ప్రజారోగ్యానికి చేటు



దోమలు చాలా చిన్నవి. కీటకాల జాతికి చెందిన దోమలు 3 నుంచి 10 మిమీ వరకు పొడవు కలిగిన ఉంటాయి. చిన్నవే కదా అని చిన్న చూపు చూస్తే కాటు వేసి చేటు తెచ్చి పెడతాయి. దోమ కాటు వల్ల ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సెఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రాణాంతక వ్యాధులు కలుగుతున్నాయి. దేమలు పెరగడానికి అనువైన వాతారణం భారత్‌లో ఉండడంతో దోమ కాటు వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా, వానాకాలంలో నీరు నిలువ ఉండడం, పచ్చదనం పెరగడంతో దోమల సంఖ్య పెరగడానికి అనువైన వాతావరణం తోడవడంతో మలేరియా, డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులు సోకడం జరుగుతోంది. పేదరికం, పరిసరాల అపరిశుభ్రత, నిరక్షరాస్యత, అవగాహన లేమి కారణంగా దోమ కాటు సమస్య భారత ప్రజలకు ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా అవతరిస్తున్నది. దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతుందనే వాస్తవాన్ని బ్రిటీష్ మెడికల్ ఆఫీసర్ డా: రొనాల్డ్ రోస్ అనే శాస్త్రవేత్త 20 ఆగష్టు 1897 రోజు ప్రపంచానికి తెలిపినందున, దాని ప్రాధాన్యానికి గుర్తుగా ప్రతి ఏట 20 ఆగష్టు రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ దోమల దినం" లేదా "వరల్డ్ మస్క్విటో డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఇండియన్ మెడికల్ సర్వీసు ద్వారా సికింద్రాబాదు రెజిమెంట్‌లో వైద్య సేవలు అందిస్తూ, రోనాల్డ రోస్ చేసిన పరిశోధనల్లో దోమల జీవిత చక్రం, దోమ కాటు సంబంధ ప్రయోగాల నిర్వహించి మలేరియా వ్యాధికి కారణం దోమ కాటు మాత్రమే అని రుజువు చేయడం, ప్రపంచానికి 20 ఆగష్టు 1897 రోజున ప్రకటించడం, 1902లో నోబెల్ బహుమతి సహితం పొందడం జరిగింది. దోమల బెడద లేకుండా చూసుకోవడం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, రోగులకు వైద్య సేవలు విస్తరించడం, జాగ్రత్తలు సూచించడం లాంటి విషయాలను ప్రచారం చేయడానికి ప్రపంచ దోమల దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. నివాస పరిసరాల్లో నీటిని నిలువ ఉండకుండా చూసుకోవడం, నిలువ ఉన్న నీటి పాత్రలపై మూతలు పట్టడం, మురికి కాలువల్లో నీటిని ప్రవహించే విధంగా జాగ్రత్త పడడం, నిలువ ఉన్న నీటిలో దోమల గుడ్లను తినగలిగే అంబూచియా లాంటి చేపలు వేయడం, దోమనాశక పెస్టిసైడ్స్ పిచికారి చేయడం, దోమలను తరమడానికి పొగ యంత్రాలను వినియోగించడం, ఇంటిలో దోమ తెరలను వాడడం, దోమలను తరిమే రిపెలెంట్స్‌ను వాడడం, శరీరాన్ని పూర్తిగా వస్త్రాలతో కప్పుకునే విధంగా బట్టలు వేసుకోవడం, రోగ లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడా లాంటి ప్రచారాలను కలిగించడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. దోమ కాటు సమస్య పట్టణాలు, పల్లెల్లో సహితం కనిపిస్తున్నది. దోమలు 3,500 ఉపజాతులుగా మానవాళి ఆరోగ్యాలను హరించే ప్రయత్నాలను చేస్తున్నాయి. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సెఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రధానమైన ప్రాణాంతక వ్యాధులు పలు రకాల వ్యాధులు కలుగుతాయి. దోమ కాటు వల్ల సోకుతున్న వ్యాధుల రోగ లక్షణాలుగా తల నొప్పి, శరీర నొప్పులు, కీళ్ల వాపులు, కీళ్ల నొప్పులు, చర్మ దురద, వాంతులు, తీవ్ర చలి జ్వరాలు, చెమట పట్టడం, అలసట, నీరసం, నాడీ సంబంధ లక్షణాలు కలుగుతాయి. 'మస్క్విటో' అనబడే స్పానిష్ పదానికి "లిటిల్ ఫ్లై (చిన్న ఈగ)" అని అర్థం. తన ఆహారంగా మానవ రక్తాన్ని పీల్చుకునే దోమలు పలు రకాల వ్యాధులను కలిగిస్తున్నాయి. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం మలేరియా కేసులు 11 పేద దేశాల్లోనే కనిపిస్తున్నాయి. దోమ కాటు వల్ల మిలియన్ల ప్రజలు రోగాలతో బాధ పడడంతో పాటు అనేకులు మరణించడం కూడా గమనిస్తున్నాం. దోమలను మన దరికి రాకుండా చూసుకోవడం, వ్యక్తిగత–పరిసరాల పరిశుభ్రత పాటించడం, దోమల వ్యాప్తి పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, అవగాహనను పెంచుకోవడం, ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం, దోమలు పెరగకుండా నిరోధించే చర్యలు చేపట్టడంలో సఫలం అయితే దోమ కాటు వ్యాధి రహిత ప్రపంచం సుసాధ్యం అవుతుంది.

# అతి పెద్ద భూతల జంతువు ఏనుగు

ఇంద్రుడి వాహనంగా ఐరావతమనే ఏనుగు ఉండడం మనకు తెలుసు. గణేషుడి శిరస్సు కూడా గజ రాజుదే. నేటికీ పలు దేవాలయాల్లో ఏనుగులను దేవుళ్ల ఊరేగింపుల్లో వినియోగించడం జరుగుతున్నది. గజ రాజును చూస్తేనే ఏదో తెలియని ప్రశాంతత అనుభవంలోకి వస్తుంది. గజము, హస్తి, కరేణువు, దంతి, మాతంగం, కుంజరం, వారణం, సింధువు అనబడే పలు పేర్లు కూడా ఉన్నాయి. ఆకారంలో పెద్దది, ప్రజాదరణ కలిగినది, ప్రశాంతతను ప్రసాదించేది, నిదానంగా మనుగడ సాగించేది, భూతలంపై ఆకారంలో అతి పెద్దది అయిన ఏనుగు కూడా నేడు మనుగడ సాధించడం ఒక సవాళుగా మారింది. ఏనుగులు గుంపులు గుంపులుగా నివసిస్తాయి. రోజులో అధిక సమయం విశ్రాంతి తీసుకునే ఏనుగులను అధిక ఆహారం తినే జంతువుగానే కాకుండా ఎక్కువ పేడను వేస్తూ ఎరువును అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒర రోజు దాదాపు 600 పౌండ్ల ఆహారం తిరగలిగానో ఏనుగులు రోజుకు 250 పౌండ్ల పేడను వేస్తాయి. ప్రతి రోజు 200 లీటర్ల వరకు నీటిని తాగుతుంది. ఏనుగుల మనుగడను ప్రధాన అవరోధంగా మానవుడు నిలవడం విచారకరం. టూరిజం, వినోదం, దేవాలయాల్లో సేవల రూపంలో ఏనుగుల ఉనికికే ప్రమాదకరంగా మారుతున్నాడు నవ్య నరుడు. ప్రతి ఏట అక్రమ వేట రూపంలో వేల ఏనుగులను చంపడం కొనసాగుతున్నది. వీరప్పన్ లాంటి సమూహాలు అక్రమ వేటతో ఏనుగులను చంపి వాటి దంతాలను చీకటి బజారులో అధిన ధనానికి అమ్మడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40,000 నుంచి 50,000 వరకు ఏనుగుల జనాభా ఉన్నట్లు అంచనా. ఏనుగులు మూడు జాతులుగా కనిపిస్తున్నాయి. ఆఫ్రికన్ సవన్న, ఆఫ్రికన్ ఫారెస్ట్, ఏసియన్ అను మూడు రకాల ఏనుగులు ఉన్నాయి. ఏనుగుల ఆవాసమైన అడవులను నరికి వేయడం, ఆహార వనరుల కోసం పోరాటం, రాజకీయ అస్థిరత, అక్రమ వేట, సాదు జంతువులుగా వాచి స్వేచ్ఛను హరించడం, మానవుడు – ఏనుగు మధ్య సంఘర్షణ లాఒమటి కారణాలతో గజరాజుల జనాభా క్రమంగా తరుగుతోంది. క్రమంగా ఏనుగుల జనాభా తగ్గుతూ అంతరించే జంతువుల జాబితాలోకి చేరనున్న గజరాజులను కాపాడుకోవడం మన కనీస కర్తవ్యమని నినదించడానికి ప్రతి ఏట 12 ఆగష్టు రోజున "ప్రపంచ ఏనుగు దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఏనుగులు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించే జంతువులుగా సామాన్య ప్రజలకు అవగాహన ఏర్పరచడంతో పాటు వాచి రక్షణకు ఏనుగుల అభయారణ్యాలను నిర్వహించడం తక్షణ అవసరంగా తీసుకోవాలి. ప్రపంచ ఏసియన్ జాతి ఏనుగుల జనాభా 60 శాతం (దాదాపు 27,000) వరకు భారత్‌లోనే ఉన్నాయి.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డీఎస్పీ నల్లపు లింగయ్య

**మద్దూర్ ఆగస్టు 19 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని మంగళవారం రోజు నిడ్చింత వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను డిఎస్పి నల్లపు లింగయ్య, కోస్గి సీఐ సైదులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి లింగయ్య మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా, కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని, పాత ఇండ్లలో ఉండరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ





తెలిపారు. ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24ల7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ లింగయ్య తెలిపారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు, పాదచారులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి మరోసారి పరీక్షలు

మర్రిగూడెం మండలంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 171 మంది కి సెకండ్ రివ్యూ



ప్రభాత సూర్య (మర్రిగూడ) కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 13న మర్రిగూడ మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 900 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 220 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు... ఎంపికైన వారిలో 171 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు.. కంటి ఆపరేషన్లు పూర్తయిన వారి కన్ను పనితీరు ఎలా ఉందనే దాని పై మంగళవారం రోజునమర్రిగూడ లో డాక్టర్లు మరోసారి కండ్లను పరీక్షించారు.. ఆపరేషన్ చేసిన కన్ను పనితీరును కంటిచూపు ను పరిశీలించి సలహాలు సూచనలు అందించారు.. అదేవిధంగా వైద్య శిబిరంలో ఆపరేషన్ అవసరం లేకుండా దూరపు చూపు దగ్గర చూపు మరియు దూరపు చూపు సమస్యతో బాధపడుతున్న వారిని ఎంపిక చేసి వారికి కళ్ళజోళ్ళు అందించారు... మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 245 మంది కి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అందించిన కళ్ళజోళ్ల ను స్థానిక నాయకులు పంపిణీ చేశారు.. రాజ్ గోపాల్ రెడ్డి గారి దయవల్ల ఉచితంగా అందించిన కళ్ళజోడు పెట్టుకొని పేపర్ క్లియర్ గా చదువుతున్నామని,, దూరపు చూపు దగ్గర చూపుతో బాధపడుతున్న వ్యక్తులు గౌరవ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు నాలుగుకాలాలపాటు చల్లగా బతకాలని ఆశీర్వదించారు...ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, నామపురం మాజీ సర్పంచ్ కంచుకంట్ల సంపత్, మాజీ సర్పంచ్ జంగిలి రవి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, బీమనపల్లి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడలా ఆల్వాల్ రెడ్డి, మండల నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి, నాగబాండి నర్సింహా సేట్, మేతరీ శంకర్, బడేటి వెంకటేష్, బీమనపల్లి రాములు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## ఈ నెల 25 న శేరిలింగంపల్లికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక..

వికలాంగులకు 6000/- వితంతు వులకు. 4000/- వృద్ధులకు.4000/ చేయూత పని వారికి అందరికి ఫించన్లు పెంచాలని ప్రధాన డిమాండ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సెప్టెంబర్ 09 హైదరాబాద్ పేరెడ్ గ్రౌండ్ లో జరిగే వికలాంగులు, వృద్ధులు, వితంతువుల లక్షలాది మంది తో జరిగే మహాగర్జన భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నియోజకవర్గాల వారీగా జరిగే సన్నాహక సదస్సులను విజయవంతం చేయాలని ఈ నెల 25న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు సన్నాహక సదస్సును నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని శేరిలింగంపల్లి ఇంచార్జి శ్యామ్లెట్ గణేష్ మాదిగ పిలుపు నివ్వడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న పెన్షన్ దారులు, పెన్షన్ రాని వారు అందరూ కలిసి పెద్ద ఎత్తున తరలి రావాలి అని శేరిలింగంపల్లి ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జీ శ్యామ్లెట్ గణేష్ మాదిగ ఈ సందర్భంగా తెలిపారు.

## ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పట్ల స్కైలాబ్ బాబు పిలుపు

**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 19( ప్రభాత సూర్య):** ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం, లౌకికత్వం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పోచంపల్లి పట్టణ, మండల బీబీనగర్ మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండవ రోజు క్లాసు బోధించడానికి విచ్చేసిన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ మతోన్మాద ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ పదకొండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల మీద దాడులు చేస్తూ ఇదేమని ప్రశ్నించిన ప్రతి ఒక్కరి పైన నిర్బంధాలను ప్రయోగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను, అడవులను తన అనియాయులైన అంబానీ, అదానీలకు, కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక తత్వం, స్వేచ్ఛ లాంటి వాటిని తొలగించి తన మనువాద ఎజెండను ప్రవేశపెట్టాలని చూస్తున్నారని అన్నారు. మోడీ పాలనలో విద్య, వైద్యం, ఉపాధి సామాన్య మానవునికి అందే పరిస్థితి లేదని అన్నారు. మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచడంతో పేదలు రెండుపూటల తిండి తినే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని స్కైలాబు బాబు పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను అన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా పెన్షన్ దారులు నూతన పెన్షన్లు ఇవ్వకపోవడం, పెంచి




ఇస్తానన్న డబ్బులు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి వెంటనే ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో పాలకవర్గం లేకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేశాయని అన్నారు. ప్రజలు తమకు ఉన్న సమస్యలను ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి ఉన్నదని అన్నారు. గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని ఈనెల 20 నుండి 25 వరకు గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో పర్యటనలు చేసి గ్రామపంచాయతీల ముందు ఆందోళన చేపడతామని, 28 నుంచి 30 వ తేదీ వరకు తహశీల్దార్ కార్యాలయాల ముందు దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ రెండు రోజుల క్లాసులకు ప్రిన్సిపల్ గా సిపిఎం పోచంపల్లి పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ వ్యవహరించగా.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కోట రామచంద్రారెడ్డి , మాజీ జిల్లా కమిటీ సభ్యులు సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పోచంపల్లి, బీబీనగర్ మండలాల కార్యదర్శి వర్గసభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, యస్.డి ఉమర్ పోచంపల్లి పట్టణ , మండల, బీబీనగర్ సంబంధించిన మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, నోముల కృష్ణారెడ్డి, నెలికంటి జంగయ్య, పత్తి బిక్షపతి, కోటా అశోక్, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, బోయపల్లి పుష్పలత, గూడూరు రాంమిరెడ్డి, సామ జంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, బేతి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయసమావేశం..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మంగళ వారం అల్విన్ క్రాస్ రోడ్స్ అతిధి బ్యాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ నెల 24 ఆదివారం రోజున కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఆదివారం సమావేశం కోసం విస్తృతంగా చర్చించడం, పార్టీ బలపడి, పూర్వ వైభవం కోసం సూచనలు సలహాలు కార్యకర్తల, నాయకులు, సలహాలు, సూచనలు తెలుసుకోవడం జరిగింది. నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ, పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు , పురుషోత్తం




యాదవ్ , వాలా హరీష్ రావు, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్, ఎర్రబెల్లి సతీష్ రావు, మార బోయిన రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ రావు, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్, దీప్తి రాజు, వెల్లంకి శ్రీనివాస్ గౌడ్, సిద్దయ్య గౌడ్, శేరిలింగంపల్లి అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగి

## నల్గొండలో 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము

**నల్గొండ ఆగస్టు 19 ప్రభాత సూర్య** నల్లగొండ పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నలగొండ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కంభంపాటి రవి



మాట్లాడారు గత 20 సంవత్సరాలుగా పట్టణ అసోసియేషన్ లో సేవ చేస్తూ , పట్టణ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నందుకు ఆనందంగా ఉంది అని, ఇంకా భవిష్యత్తులో అసోసియేషన్ అభివృద్ధికి నా వంతుగా విధులు నిర్వహిస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రఫీ సోదరులకు 186 ప్రపంచ ఫోటోగ్రఫీ శుభాకాంక్షలు తో పాటుగా, ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ ఫోటోగ్రఫీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, అప్డేట్ అవుతూ టెక్నాలజీని అందుపుచ్చుకుంటూ, ఫోటోగ్రఫీ పరంగా వస్తున్న ,కాంపిటీషన్ ని తట్టుకుంటూ ముందుకు పోవాలని, కష్టమర్కు మీ విలువైన ఫోటోగ్రాఫిక్ తో పాటుగా ఫోటోగ్రఫీలో వస్తున్న టెక్నాలజీని అందజేయాలని , అలాగే ఫోటోగ్రఫీ పరంగా ఉన్న ఒడిదుడుకులను తట్టుకొని, కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని కుటుంబ భరోసా పథకంలో చేరగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసపత్రి జనార్ధన్, పెరిక నాగరాజు, సామనబోయిన రాము, కలగొని సప్తగిరి, సయ్యద్ కలియమల్ల, శ్రీరామదాసు గోపి ,పల్లా వెంకటరెడ్డి, కోట శ్రీనివాస్, కలగోని ధనుంజయ గౌడ్ , రెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం రూపేంద్ర కుమార్, తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సామల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

-వాతావరణ కాలుష్యం నివారించడంలో మీరు భాగస్వాములు కావాలి...

-మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాంరెడ్డి



**చౌటుప్పల్. ఆగస్టు 19. ప్రభాత సూర్య:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి అన్నారు. వనమహోత్సవం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ చేపట్టారు. మంగళవారం 12 ,13,14,15వ వార్డులలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి వార్డు ప్రజలకు మొక్కలును వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తమతమ ఇండ్లలో చెట్లను పెంచుకోవాలని, తద్వారా కుటుంబ ఆరోగ్యంతో పాటు ఆనందంగా జీవనం సాగుతుందని అన్నారు. వాతావరణ కాలుష్యం నివారించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. భూమండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతం పెంచేందుకు, వర్షాలు పడేందుకు, అలాగే విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నా రు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ సందగళ్ళ విజయ, మేనేజర్ అంజయ్య , వార్డు ఆఫీసర్లు ధనమ్మ, పవన్ కుమార్, ఎన్ కుమార్, బిల్ కలెక్టర్ హరీష్, మల్లికార్జున్,టీఎంసీ కవిత, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, ఆర్ పి జవాన్లు నరసింహ, అంజయ్య ,మున్సిపల్ సిబ్బంది, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**చౌటుప్పల్.ఆగస్టు 19. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంను స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి బైక్ ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫోటో అనేది మదిలో ఎల్లప్పుడూ గుర్తుండిపోయేదని అలాంటి ఫోటో తీయడం ఫోటోగ్రాఫర్ గొప్పతనమన్నారు. ప్రతి ఫోటోగ్రాఫర్ కష్టపడి స్వశక్తిపై ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం కాటమరాజు గౌడ్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు తూర్పునూరి సాయిలు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుక్క సామి,సహాయ కార్యదర్శి రోషణగారి రాఘవేంద్ర గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ చింతల గణేష్,మెట్టు రామచంద్రారెడ్డి,భారత మధు,కందగట్ల కృష్ణ,భీమనపల్లి బలరాం, నల్లంకి మహేష్ గౌడ్, ఎంఎస్ఆర్ రవి,కత్తుల రవి,వరికుప్పల మహేష్,దోర్నాల వాసుదేవ్,వనం రాజేష్,పగిళ్ల మహేష్,నాని,నూనె నవీన్,శివ చారి,కృష్ణ,బొడిగె ప్రభాకర్,సంతోష్,నిఖిల్ చారి పాల్గొన్నారు.

## మండల స్థాయి బోధన అభ్యాసన సామాగ్రి ప్రదర్శన



**మద్దూర్ ఆగస్టు 19 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు షా గార్డెన్లో మండల స్థాయి బోధన అభ్యాస సామాగ్రి ప్రదర్శనను స్థానిక ఎంఈఓ బాలకిష్టప్ప ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లోని బోధించే సామాగ్రిని వారు ప్రదర్శన రూపకంగా ప్రతి ఒక్కరికి చూపించారు. ప్రతి సబ్జెక్టు నుంచి 15 అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మాజీ సర్పంచ్ అరుణ వెంకట రాములు గౌడ్ మాజీ ఎంపీటీసీ సిపిరి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకుడు వీరేష్ గౌడ్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు సవిత, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, భాస్కర్ ,రవీందర్ ,భీమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక....




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నాడు అల్విన్ క్రాస్ రోడ్స్ అతిధి బ్యాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నెల 24 ఆదివారం రోజున కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. 24వ తేదీ మీటింగ్ కోసం స్ట్రాటజీ ప్లానింగ్,నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలపరచాలని మరింత పెంపొందించే చర్చలు, ప్రధాన మీటింగ్ కు సిద్ధపడే విధంగా చేయడం జరిగింది. “ఈ సమావేశం విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని నాయకులు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు.నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, పురుషోత్తం యాదవ్,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, కే.ఎన్. రాములు, గోపరాజు శ్రీనివాస్ రావు, వసంత్, శ్రీకాంత్, రోజా, వెంకట్, బాబు మియా, రవీందర్ యాదవ్, ఎర్రబెల్లి సతీష్ రావు, కిరణ్ యాదవ్, అల్లావుద్దీన్, సంతోష్ 106 డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి.

నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన కలిగి ఉండాలి

ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి

రాబోయే గణేష్ ఉత్సవాలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి





**మద్దూర్ ఆగస్టు 19 ప్రభాత వార్త** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు మంగళవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మద్దూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీ స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ సిబ్బంది వివరాలు, పోలీసు శాఖ అందించిన కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సిబంది నిర్వహిస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అలాగే విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించి. సమస్యలు తెలుసుకొని సమాచారని సేకరించాలని, గణేష్ విగ్రహాల సమాచారాన్ని సేకరించి, వారు ఆన్లైన్ పోలీస్ పోర్టల్ లో అనుమతి పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని, నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబంది పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

– మక్తా గ్రామస్తులు....



**మియాపూర్ ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ గ్రామ శివారులో గల మిదికుంట చెరువు కట్ట మైసమ్మ ఆలయాన్నీ అభివృద్ధి చేస్తామని మక్త గ్రామస్థులు తెలిపారు. మంగళవారం రోజు గ్రామస్థులందరూ కలిసి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. త్వరలో ఆలయ అభిర్వుద్ది కమిటీనీ ఏర్పాటు చేసి, కమిటీ ద్వారా సమష్టి నిర్ణయాలు తీసుకొని మన సంస్కృతి, సంప్రదాయ పండుగలు నిర్వహిస్తూ, భక్తులకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా

మంత్రి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న మాధగోని వెంకటేష్ గౌడ్









**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 19( ప్రభాత సూర్య):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆగస్టు 19, 2025 ఐ పిఆర్ తెలంగాణ ప్రభుత్వ మంగళవారం హైదరాబాద్ గ్రీన్ పార్క్ హెూటల్ లో 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ఐ పిఆర్ తెలంగాణ ప్రభుత్వము సమాచార, పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం–2025 ఫోటోగ్రఫీ రాష్ట్రస్థాయి కాంపిటేషన్లో నిర్వహించారు. 744 ఫోటోలు పోటీ పడగా నేను తీసినటువంటి ఫోటోకి చేయూత పెన్షన్ పథకం కేటగిరీలో 5,000 రూపాయలు క్యాష్ అవార్డు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన మదగోని వెంకటేశంగౌడ్(తేజ) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, కె. రామకృష్ణారావు, ఐ.ఎ.ఎస్. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వం అధ్యక్షత సిహెచ్. ప్రియాంక, ఐఎఎస్ స్పెషల్ కమిషనర్, ఐ అండ్ పిఆర్ డిపార్ట్మెంట్, ప్రభుత్వం చేతులమీదుగా అవార్డు అందుకున్నాడు.

## డాక్టరేట్ సాధించిన ఫిజికల్ డైరెక్టర్ అనలూరి భావన

దండు మల్కాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు...

ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్త డాక్టర్ వి నారాయణన్, ఉస్మానియా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా స్వీకరణ...

విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దటమే నా లక్ష్యం...

ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనలూరి భావన






**చౌటుప్పల్.ఆగస్టు 19. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనలూరి భావన డాక్టరేట్ సాధించారు. ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్త డాక్టర్ వి నారాయణన్ ఉస్మానియా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం కుమార్ చేతులమీదుగా మంగళవారం డాక్టరేట్ పట్టాను ఆమె అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్త డాక్టర్ వి. నారాయణన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ ల చేతులమీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను అందుకోవటం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనలూరి భావన హైదరాబాదులోని ప్రభుత్వ కళాశాలలో బీపీఈడి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంపీఈడీ పూర్తిచేసి 2000 సంవత్సరంలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగంలో చేరారు. తన ఉద్యోగ జీవితంలో ఇప్పటివరకు 50 మంది పైగా హై స్కూలు విద్యార్థులను జాతీయస్థాయి, మరో వంద మందికి పైగా విద్యార్థిని విద్యార్థులను రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా ఆమె తీర్చిదిద్దారు. అనలూరి భావన క్రీడాకారిణిగా జాతీయస్థాయి క్రీడా పోటీల్లో, జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించారు. దండు మల్కాపురం జెడ్పి ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తూనే "విద్యార్థులపై ఆటలు ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయి" అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పరిశోధన పత్రం సమర్పించి డాక్టరేట్ ను సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సాటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు. అనలూరి భావన గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ క్రీడాకారిణిగా పురస్కారాన్ని అందుకున్న క్రీడాకారిణిగా గుర్తింపు పొందారు . పీహెచ్డీ చేసి డాక్టరేట్ సాధించినందుకు సంతోషంగా ఉందని సహకరించిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలను భావన తెలిపారు. తాను చిన్నతనం నుంచి క్రీడల్లో ఆసక్తి చూపించేదాన్ని, వేల మంది విద్యార్థులకు క్రీడల్లో శిక్షణను ఇచ్చానని భావన తెలిపారు. విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని తెలిపారు. తనకు అనునిత్యం అండదండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న తన భర్త నారాయణ సహకారం, ప్రోత్సాహంతో తాను మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తానని అనలూరి భావన తెలిపారు.

# నేర సమీక్షా సమావేశం




జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్గొండ ఆగస్టు 19 ప్రభాత సూర్య** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజల కు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్,అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, డి.సి.ఆర్.బి డీఎస్పీ రవి కుమార్,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ, ఏ. ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్, ఓ, సి. పేద ప్రజలకు వరంలాంటిది

?? అనారోగ్యం తో బాధపడుతున్న ఆంబోతు బల్పం కు 3,50,000. ల ఎల్, ఓ ,సి . ని అందచేసిన నల్గొండ జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి లిపాశం సురేందర్ రెడ్డి



**ప్రభాత సూర్య (మర్రిగూడ)** ?? మర్రిగూడ మండలం ఖుదబక్షపల్లి గ్రామ పరిధిలో ఉన్న సాయిబండ తాండకు చెందిన ఆంబోతు బల్పం అనారోగ్యం తో బాధ పడుతుండటం తో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో మెరుగైన వైద్యం కోసం చేరినాడు ఈ సందర్భంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో 3,50,000. (మూడు లక్షల యాభై వేలు ) మంజూరు అయిన ఎల్, ఓ ,సి . ని నల్గొండ జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి చేతుల మీదుగా బాధితునికి అందచేశారు . ఈ కార్యక్రమం లో . పందుల పాండు గౌడ్, సురేష్, ఆంబోతు హనుమంత్ మరియు తదితరులు ఉన్నారు

## మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్



**చౌటుప్పల్.ఆగస్టు 19.ప్రభాత సూర్య** చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో మంగళవారం సమర్థన ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రైవ్ లో చౌటుప్పల్ పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి సుమారు 150 మంది అభ్యర్థులు పాల్గొనడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో హైదరాబాదు చెందిన యంగ్ ఇండియా, యాక్సిస్, పేటీఎం, జస్ట్ డయల్, మెడిప్లస్, ఎంఆర్ఎఫ్, టాటా ఎంటర్ప్రైజెస్, షాపర్ స్టాపర్, కంపెనీలకు చెందిన హెచ్ ఆర్ లు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించగా 40 మంది అభ్యర్థులను ఎంపిక అయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు కంపెనీ తరఫున ఆఫర్ లెటర్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్వ్యూ కి ఎంపికైన అభ్యర్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి సూపరిండెంట్ విజయ్ సర్ ,సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ సర్, కళాశాల అధ్యాపక బృందం,సమర్థన ట్రస్ట్ తెలంగాణ స్టేట్ ఇన్చార్జ్ ఎన్, శ్రవణ్ కుమార్, సహ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా బలరాం యాదవ్ చే సన్మాన కార్యక్రమం ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ కి చెందిన గణేష్ యాదవ్ ను సన్మానించడం జరిగింది. గత 15 సంవత్సరాలు గా బొటానికల్ గార్డెన్ నుండి చుట్టుపక్కల ప్రాంతాలలో సరైన రోడ్డు సౌకర్యం లేని సమయం నుండి . కొండాపూర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫోటో అంటే ఈ భూ ప్రపంచం పై మనిషి జ్ఞాపకాన్ని రూపాన్ని చూపించేదే ఫోటోగ్రఫీ, ఇలాంటి మంచి వృత్తిని ఎంచుకొని ప్రతి ఒక్కరితో స్నేహ భావంగా మెదిలే గణేష్ ను ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శాలువతో సత్కరించి సన్మానించడం జరిగింది, అనంతరం శ్రీనివాస్, నవీన్ లు కూడా గణేష్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలరామ్ యాదవ్ తో పాటు రమేష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, వెంకటేశ్వర్లు, అవదీష్, నారాయణ, జయపాల్ రెడ్డి, అశోక్, సన్నీ యాదవ్, వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.ద

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి పదివేల రూపాయలు బహుమతి అందజేత

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొడ్డేటి లక్ష్మీనరసింహ




**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** విద్యార్థులను ప్రతిభను గుర్తించి చదువు పట్ల ఆసక్తి పెరిగే విధంగా ఏదో ఒక రకంగా విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నంత శిఖరాలకు చేరుతారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొడ్డెట్టి లక్ష్మీనరసింహ అన్నారు.. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం పరిధిలోని దామెర భీమనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుండి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని జిల్లా భవానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొడ్డెట్టి లక్ష్మీనరసింహ మంగళవారం పదివేల రూపాయల చెక్కును బహుమతిగా అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులను చదువుపట్ల ప్రోత్సహించడం చాలా అవసరమనీ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఏదో రకంగా ప్రోత్సహిస్తే వారిని చూసి మిగతా విద్యార్థులు కూడా చదువు పట్ల ఆసక్తి కనపరుస్తారని అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, జిల్లా శంకర్, ఎలుక పల్లి లింగయ్య, సురేష్, మధు, నరసింహ, ప్రవీణ్, శివ పాల్గొన్నారు

# అప్పుడు ఆనకట్టలు కట్టలేదు...
# ఇప్పుడు నీళ్లు ఆపడం లేదు

**కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరంపై విషం చిమ్ముతుండ్లు**
**పార్వతీ బ్యారేజి గేట్లు ఎందుకు ఎత్తిండ్లో జవాబు చెప్పాలే**
**లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలు చేస్తాండ్లు**
**ఈనాడు గోదారమ్మ గోడు కాంగ్రెస్సోళ్లకు కనబడుతలేదా**
**పార్వతి బ్యారేజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని :** 40ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరినదిపై ఆనకట్టలు కట్టాలనే ఆలోచన చేయలేదని, ఈనాడు అధికారంలో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని చూడటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని పార్వతీ బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ బారీ వర్షాలు పడి ఎగువనుంచి బారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళ్లు వృధాగా పోతుంటే గోదావరిననది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెల్లబోసుకుంటుందన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్దంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్ని వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సాధ్యం కాదనుకున్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ పార్వతీ బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ఒక ప్రాంతానికి పరిశ్రమనో ప్రాజెక్టు వస్తే దానిలో ఏదైనా సమస్య ఉంటే అక్కడి నాయకులు సరిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలే తప్ప దానిని పూర్తిగా పనికి రాకుండా చేయవద్దని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగుపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు యెగోళపు శంకర్ గౌడ్,గుజ్జుల రాజిరెడ్డి, ఆరేపల్లి కుమార్,తగరం శంకర్ లాల్, మిర్యాల ప్రసాదరావు, కాయితి సమ్మయ్య, మాచిడి రాజు గౌడ్, కొండ రవీందర్, కనవేణ శ్రీనివాస్ యాదవ్, ఇర్ఫాన్, అసిఫ్ ఖాన్, పోలు కనుకరాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జనరిక్ మందుల ప్రమోషన్‌కై చర్యలు తీసుకోవాలి

**జనరిక్ మందులు వ్రాయని డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి**
**గ్రీవెన్స్ లో హనుమకొండ కలెక్టర్ కు పిర్యాదు చేసిన తెలంగాణ హాస్పిటల్స్, పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి**



ప్రజా ఆరోగ్యం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మందుల వినియోగం, ప్రజా ఆరోగ్యం, డాక్టర్ల పనితీరుపై శ్రద్ధ తీసుకోవడం లేదని, జనరిక్ మందులు వ్రాయడం, ఇతర ప్రజా ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం విడుదల చేసిన జి.ఒ లను అమలు చేయాలని తెలంగాణ హాస్పిటల్స్ – పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు బి. సతీష్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ సంయుక్తంగా హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఇచ్చిన పిర్యాదులో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2011 లో జారీ చేసిన జి.ఒ.ఎం.ఎస్ నంబర్ 54, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2016 లో జారీ చేసిన అతిసాదారణమైన నోటిఫికేషన్ పార్ట్ 3, సెక్షన్ 4 ప్రకారం మెడికల్ కౌన్సిల్ లో రిజిస్టర్ అయిన ప్రతి డాక్టర్ వారు వ్రాసే మందులను జనరిక్ పేర్లతో మాత్రమే వ్రాయాలని నిబంధన ఉన్నప్పటికీ చాలా మంది డాక్టర్లు వ్రాయడం లేదని ఆ పిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్దంగా ప్రవర్తించే డాక్టర్లపై, హాస్పిటల్స్ పై వృత్తిపరమైన చెడు ప్రవర్తనకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలతో పాటు, అపరాధ రుసుము వేసి చర్యలు తీసుకునే అధికారం ఉన్నతాధికారులకు ఉందని నిబంధనలు ఉన్నపటికీ అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, ఎంసిఐ నిబంధనల ప్రకారం వివిధ ప్రజా ఆరోగ్య సమస్యలు, జనరిక్ మందుల వినియోగం కోసం ప్రజలను చైతన్యం చేయడంతో పాటు, అమలు తీరుపై సమీక్ష జరపడం కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్ హోదాలో జిల్లా స్థాయి కమిటీ (డి ఎల్ సి) నియమించాలని సూచనలు ఉన్నపటికీ అలాంటి కమిటీ నియమించలేదని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వెంటనే పేరెంట్స్, అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఫార్మసీ కంపెనీలతో కుమ్మక్కైన డాక్టర్ల దోపిడీని అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎఫ్ నాయకులు ఐతం నగేష్, న్యాయవాదులు మొగిలయ్య, ఎగ్గడి సుందర్ రామ్ లు పాల్గొన్నారు.

# స్కెచ్ ఫెయిలై.. కటకటాల పాలు




**వరంగల్ :** వివాహేతర సంబంధం వ్యవహారం బయటికిపొక్కడంతో కట్టుకున్న భర్తకు చంపేందుకు ఖతర్నాక్ స్కెచ్ వేసింది ఓ కిలాడీ లేడీ.. ప్రియుడితో కలిసి భర్తను కడతతెర్చడానికి ప్లాన్ చేసింది.. అంతా అనుకున్నట్లే జరిగింది.. ఆ ప్రియుడు అతని స్నేహితులు కలిసి పక్కా ప్లాన్ తో భర్తని తీసుకెళ్లి అతికిరాతకంగా చిత్రహింసలు పెట్టారు.. కానీ, చనిపోయాడనుకున్న ఆ భర్త బతకడంతో అసలు కథ బయటపడింది.. ప్రియుడితో సహా ఆ కిలాడీ లేడి కటకటాల పాలయింది. ఈ షాకింగ్ ఘటన తెలంగాణలోని వరంగల్‌లో జరిగింది.వరంగల్‌లోని మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజు అనేవ్యక్తి పై 14వ తేదీ రాత్రి హత్యాయత్నం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు అతన్ని పోతననగర్ డంపింగ్ యార్డ్ సమీపంలో అత్యంత కిరాతకంగా చిత్ర హింసలు పెట్టి దాడి చేశారు.. అతను చనిపోయాడనుకొని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు.. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతన్ని హాస్పిటల్‌కి తరలించి విచారణ చేపట్టిన పోలీసులకు అసలు కథ తెలిసింది.ఈ సంఘటన వరంగల్ రామన్నపేట ప్రాంతంలోని రఘునాథ్ కాలనీలో జరిగింది.. గంగరబోయిన పద్మకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మోత్కులగూడేనికి చెందిన పోతుల సందీప్ తో మూడు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది.. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధంగా మారింది.. ఈ క్రమంలో ప్రియుడు సందీప్ కు తన భర్త రాజుతో స్నేహం చేసి ఇంటికి వచ్చేలా ప్లాన్ చేసింది.పద్మ భర్త రాజు ప్రయివేట్ చిట్టీలు వేసేవాడు. సందీప్‌తో తన భర్త వద్ద చిట్టీలు వేయించిన పద్మ నిత్యం సందీప్ తన ఇంటికి వచ్చేలా లైన్ క్లియర్ చేసింది. రాజు ఇంట్లోలేని సమయంలో కూడా సందీప్ తరచుగా వచ్చి తన భార్యతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని.. ఇరుగు పొరుగు వారి ద్వారా రాజు చెవిన పడింది.రాజుకు ఈ విషయం తెలియడంతో.. అతను భార్య పద్మను మందలించాడు.. ఈ క్రమంలో హైరానా పడిపోయిన భార్య పద్మ.. ప్రియుడు సందీప్‌తో కలిసిభర్త హత్యకు స్కెచ్ వేసింది. తన ప్రియుడికి కొంతడబ్బు సుపారి ఇచ్చి భర్తను అడ్డు తొలగించాలని ప్లాన్ చేసింది. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో ఈ నెల 14వ తేదీన సందీప్ తన స్నేహితులు ప్రమోద్, షబ్బీర్, స్వర్ణాకర్‌తో కలిసి పోతననగర్ డంపింగ్ యార్డు వద్ద రాజుపై దాడికి పాల్పడ్డారు. అతన్ని విచక్షణా రహితంగా కొట్టి గొంతునులిమి హత్యాయత్నం చేశారు.దాడి అనంతరం.. అతడు స్పృహ తప్పి పడిపోవడంతో చనిపోయాడనుకోని అక్కడ నుండి వెళ్లిపోయారు.. రాజు చాలా సేపు అపస్మారక స్థితిలోనే ఉన్నాడు.. ఈ క్రమంలోనే.. డంపింగ్ యార్డు వద్ద రాజును గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా ప్రాణపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. ఈ ఘటన జరిగిన వెంటనే పద్మ.. రాజుపై చంపారనుకుని.. వెంటనే సందీప్ కు రూ.3 లక్షలు అందజేసినట్లు పోలీసులు గుర్తించారు.అయితే.. రాజు బతికి ఉన్నాడనే విషయం తెలుసుకున్న పద్మ అదేరాత్రి ఇంటిలో ఉన్న మరో 6 లక్షల రూపాయలు తీసుకుని సందీప్ తో వెళ్లిపోయిందని పోలీసులు తెలిపారు . ఈ ఘటనపై రాజు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సందీప్, పద్మను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మరో ముగ్గురు ప్రమోద్, షబ్బీర్, స్వర్ణాకర్ పరారీలో ఉన్నారు.. అరెస్టయిన వారి వద్ద 5.లక్షల 40 వేల రూపాయల నగదు.. ఓ కారు, రెండు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఫోటోగ్రఫీ పోటీల్లో నల్గొండ ఫోటో జర్నలిస్టులకు అవార్డులు



**నల్గొండ ఆగస్టు 19** ప్రభాత సూర్య ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2025 తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో నల్గొండ ఫోటో జర్నలిస్టులకు అవార్డులు వచ్చాయి ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్ కి రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు చేయూత రాజీవ్ ఆరోగ్యశ్రీ అంశాలపై మూడు బహుమతులు అందుకున్నారు ది హాన్స్ ఇండియా ఫోటోజర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ కు రాజీవ్ యువ వికాసం లో అవార్డు గెలుచుకున్నారు తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన పోటీలలో బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డు ఎఫ్ టి సి సి ఐ తెలంగాణ టూరిజం వారు నిర్వహించిన పోటీలలో రాష్ట్ర ప్రథమ బహుమతి గెలుపొందారు మనం న్యూస్ ఫోటోగ్రాఫర్ కారింగు శ్రీనివాస్ గౌడ్ రైతు భరోసా అంశంలో మూడో బహుమతి అందుకున్నారు నవతెలంగాణ ఫోటోగ్రాఫర్ కారింగు వెంకటేష్ గౌడ్ చేయూత ఆరోగ్యశ్రీ లో మూడవ బహుమతి అందుకున్నాడు హైదరాబాద్ గ్రీన్ పార్క్ హొటల్ లో మంగళవారం రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కమిషనర్ ప్రియాంక ఐఎస్ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సి పి ఆర్ ఓ మన్సూర్ చేతుల మీదుగా అవార్డు లు అందుకున్నారు


## ఎరువుల పరిశ్రమలలో తనిఖీలు..





**చౌటుప్పల్.ఆగస్టు 19. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల పరిధిలో గల పరిశ్రమలలో సబ్సిడీ యూరియాను ఇతర పరిశ్రమలకు తరలించే చర్యలను అరికట్టడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, పరిశ్రమల విభాగం ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల పరిధిలో గల పరిశ్రమలను మంగళవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల లో భాగంగా ఎరువుల తయారీ, పురుగుమందుల పరిశ్రమలైన ఎస్ అగ్రి కేర్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ పెస్ట్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, మా అగ్రి సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆరెగూడెంలోని పటిదార్ ఇండస్ట్రీస్ లలో యూరియా నిల్వలు పరిశ్రమలలో ఎక్కడైనా నిలువ ఉంచారా లేదా అని తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలియజేశారు. ఎవరైనా సబ్సిడీ యూరియాను నిల్వ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు. రైతులకు సంబంధించిన సబ్సిడీ యూరియా అవసరాల మేరకు అందుబాటులో ఉన్నదని తెలియజేశారు. తనిఖీ కార్యక్రమంలలో జాయింట్ యాక్షన్ టీం కమిటీ, జిల్లా వ్యవసాయ శాఖ టెక్నికల్ వ్యవసాయ అధికారి రాజేష్ చైతన్య, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఎస్సై బి అజయ్ భార్గవ్, పరిశ్రమల విభాగం సీనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మపురి మధు కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం





**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన ధర్మపురి వెంకటయ్య బుచ్చమ్మ కుమారుడు ధర్మపురి మధుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను ఇస్రో ఛైర్మన్ డా. వి నారాయణన్ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగురమ్ చేతులమీదుగా డాక్టరేట్ ప్రధానం చేశారు.మధు చిన్నతనం నుండి కాకరవాయి ప్రభుత్వ స్కూల్లో 10 వ తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్ పాల్వంచ గురుకుల విద్యాలయంలో డిగ్రీ నిజాం కాలేజీ హైదరాబాద్ పీజీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పిహెచ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు.హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ధర్మపురి మధు కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి ఉపేందర్ పర్యవేక్షణలో హెటెరోవాలెంట్ మెటల్ ఆక్సైడ్ ఆధారిత సెమీకండక్టర్ ఫోటోక్యాటాలసిస్ ద్వారా మురుగునీటి నుండి సేంద్రీయ రంగులను తొలగించడం పై పరిశోధనలు అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్డీ సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకు హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ అవార్డుని ప్రకటించింది.

## ఘనంగా ఫోటో గ్రాఫి దినోత్సవ వేడుకలు




**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 19( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఓరుగంటి లింగస్వామి ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, వృద్ధులకు,గర్భిణీలకు అలాగే అంగన్వాడి కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె. పాషా, కొండ శ్రీకాంత్ గౌడ్,గంగపురం సాయి గౌడ్,చిలువేరు శంకర్, చిలువేరు సాయిబాబా, మొగుదాల ప్రదీప్, వీరమల్ల శ్రావణ్, మందుగుల సాయి కిరణ్, బాకారం నాగార్జున, టేకుమట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు





# ఫన్నీగా 'బిగ్‌బాస్ 9' అగ్నిపరీక్ష ప్రోమో

ఇప్పటివరకు బిగ్‌బాస్ తెలుగు షో 8 సీజన్లు పూర్తి చేసుకుంది. వచ్చే నెల 7 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి సామాన్యులకు ఎక్కువగా తీసుకునే ఉద్దేశంతో అగ్నిపరీక్ష పేరుతో పోటీ పెడుతున్నారు. రెండు వారాల పాటు సాగనున్న ఈ పోటీలో పలు గేమ్స్ పెట్టి చివరగా ముగ్గురు సామాన్యులని ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలోనే తొలి ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమోని రిలీజ్ చేశారు. అగ్నిపరీక్ష షోకి శ్రీముఖి యాంకర్ కాగా.. గత సీజన్లలో పాల్గొన్న అభిజీత్, నవదీప్, బింధుమాధవి జడ్జిలుగా వ్యవహరిస్తారు. మొత్తం 45 మంది సామాన్యులకు పలు పోటలు పెట్టి చివరగా ముగ్గురుని ఎంపిక చేస్తారు. తొలి ఎపిసోడ్ ప్రోమో బట్టి చూస్తుంటే ఇది కూడా ఎంటర్‌టైనింగ్‌గానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా యాంకర్, జడ్జిలని చూసేసరికి చాలామంది కాస్త మొహమాటపడుతుంటారు. అగ్నిపరీక్షలో మాత్రం జడ్జిలతో మాట్లాడుతూ, యాంకర్ శ్రీముఖికి కౌంటర్స్ ఇస్తూ సామాన్యులు బాగానే ఫన్నీగా ఉన్నారు. ఈ ప్రోమోలో ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి వచ్చాడు. వాళ్లతో శ్రీముఖి–నవదీప్–బింధుమాధవి చేసిన సందడి ప్రోమోలో చూడొచ్చు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 5 వరకు ఈ అగ్నిపరీక్ష గేమ్ షో ఉండనుంది.




## ఎ కూలీ చిత్రాన్ని అందుకుంటుందా..?
## తారక్, హృతిక్ రోషన్ వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఇవే

టాలీవుడ్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ఇచ్చిన చిత్రం వార్ 2 అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటించాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా మేకర్స్ వార్ 2 వరల్డ్ వైడ్ తాజా వసూళ్లను ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. వార్ వరల్డ్‌వైడ్‌గా రూ.300.50 కోట్లు గ్రాస్ రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.240 కోట్లు వసూళ్లు చేయగా.. ఓవర్సీస్‌లో రూ.60.50 కోట్లు రాబట్టింది. అయితే వార్ 2తోపాటే విడుదలైన కూలీ సినిమా కలెక్షన్లతో పోలిస్తే ఈ ఫిగర్ తక్కువే. కూలీ వరల్డ్‌వైడ్‌గా రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి కూలీ సినిమా వసూళ్లను వార్ 2 చేరుకుంటుందా..? అనేది చూడాలి. వార్ 2 %=ఖీ ూజూు ఖఅఅజవతీంవ%లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వచ్చిన ఆరో సినిమా వార్ 2. మరి సెకండ్ వీక్‌లో వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉంటాయో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

## సితార పోస్ట్ వైరల్.. ఇంతకీ ఏమైంది?

ఇప్పుడంతా సోషల్ మీడియా జమానా. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అన్ని రకాల ఫ్లాట్‌ఫామ్స్‌లో కనిపిస్తున్నారు. అయితే సోషల్ మీడియా వల్ల మంచి ఉన్నట్లే చెడు కూడా బోలెడంత ఉంది. ఫేక్ అకౌంట్ల బాధ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. సెలబ్రిటీలు, వాళ్ల పిల్లలు వీటి బారిన పడుతుంటారు. ఇప్పుడు మహేశ్ బాబు కూతురు సితారకు కూడా అలాంటి అనుభవమే ఎదురైనట్లు ఉంది. దీంతో ఓ పోస్ట్ పెట్టింది. క్లారిటీ ఇచ్చింది. 'నా పేరు మీద పలు ఫేక్ అకౌంట్స్ ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ఫ్రెండ్స్, ఫ్యామిలీ.. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే అకౌంట్ ఉంది. ఇదే నా అఫీషియల్. ఏదైనా చెప్పాలనుకుంటే దీని ద్వారా చెబుతా. వేరే ఏ సోషల్ మీడియాలోనూ నాకు ఖాతా లేదు' అని సితార ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరి సితారకు ఈ మధ్య కాలంలో ఫేక్ అకౌంట్స్ వల్ల ఏదైనా సమస్య ఎదురైందేమోనని అనిపిస్తుంది. లేదంటే సడన్‌గా ఇప్పుడెందుకు ఈ పోస్ట్ పెడుతుంది? సితార విషయానికొస్తే క్లాసికల్ డ్యాన్స్ లాంటివి నేర్చుకుంటుంది. ప్రస్తుతానికైతే టీనేజర్. నటి అవుతానని గతంలో ఓసారి చెప్పింది. మరి ఎప్పుడు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుందో చూడాలి? మహేశ్ బాబు విషయానికొస్తే రాజమౌళితో సినిమా చేస్తున్నారు. పదిరోజుల క్రితం మహేశ్ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అప్డేట్ వస్తుందని అభిమానులు ఎదురుచూశారు కానీ నవంబరులోనే అలాంటివి ఉంటాయని రాజమౌళి క్లారిటీ ఇచ్చారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.